www.prajajwalanews.com

# ప్రజాజ్వాల

తెలుగు దినపత్రిక

మంగళవారం | 16-9-2025 | సంపుటి: 15 | సంచిక: 91 | పేజీలు : 8 | వెల : 4/- | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

ప్రజాజ్వాల తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును

చీఫ్ ఎడిటర్ మాదగాని సుగ్రీవుడు, 9441284503

## 17వ మినీ హ్యాండ్‌బాల్ నేషనల్ ఛాంపియన్‌షిప్ గోడపత్రికను ఆవిష్కరించిన సిఎం



హైదరాబాద్: తెలంగాణ హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 26 నుండి 29 వరకు నిజాం కళాశాలలో జరిగే 17వ హెచ్‌ఎఫ్‌ఐ మినీ హ్యాండ్బాల్ నేషనల్ ఛాంపియన్‌షిప్ పోస్టర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో సోమవారం ఆవిష్కరించారు. క్రీడలకు ప్రోత్సాహాన్ని అందిస్తూ, రాష్ట్రంలోని యువత క్రీడల వైపు మరింత ఆసక్తితో ముందడుగు వేయాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ఆకాంక్షిం చారు. దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాల నుంచి సుమారు 1200 మంది క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించనున్నారని నిర్వాహకులు తెలిపారు. పోటీలు నాలుగు రోజుల పాటు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్ ఆథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివసేనా రెడ్డి, తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్రెడ్డి రాంరెడ్డి, తెలంగాణ ఖో-ఖో అసోసియేషన్ అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్, జాయింట్ సెక్రటరీ రమేష్, రిఫరీస్ బోర్డు చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సోలిపురం వెంకట్రాంరెడ్డి, ఎంఎంసి డైరెక్టర్ పన్యాల జైపాల్ రెడ్డి, అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.




## రీయింబర్స్‌మెంట్ విషయంలో ప్రభుత్వ అలసత్వాన్ని తీవ్రంగా ఖండించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**రేవంత్ ప్రభుత్వ నిర్వాకంతో 13 లక్షల విద్యార్థుల భవిష్యత్తు అంధకారం**

**కాంగ్రెస్ నేతల కనుసన్నల్లోనే యూరియా బ్లాక్ మార్కెట్**

**రేవంత్ పాలనలో హైదరాబాద్‌లో పెరిగిన క్రైమ్ రేట్**

**జూబ్లీహిల్స్ నుంచే కేసీఆర్ జైత్రయాత్ర మొదలవ్వాలి**

**జూబ్లీహిల్స్ నియోజకవర్గ పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్**

హైదరాబాద్: రేవంత్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో 13 లక్షల పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడానికి ఒక్క పైసా కూడా లేదని డిప్యూటీ సిఎం చెప్పడం కాంగ్రెస్ ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమన్నారు. విద్యార్థుల ఫీజుల కోసం లేని డబ్బులు, కమీషన్లు, కాంట్రాక్టులకు మాత్రం ఎక్కడి నుంచి వస్తున్నాయో ప్రభుత్వం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్ లో జరిగిన జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళరావు నగర్ డివిజన్ స్థాయి బూత్ కమిటీ సమావేశంలో పాల్గొన్న కేటీఆర్, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తాము 20 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బిల్లులను చెల్లించామన్నారు. 2014లో అధికారంలోకి వచ్చినప్పుడు గత కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ లో ఉంచిన మూడు వేల కోట్ల రూపాయలను కూడా చెల్లించామన్నారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం డబ్బులు లేవన్న సాకుతో పెండింగ్ బకాయిలను ఇవ్వడం లేదని విమర్శించారు. డబ్బులన్నీ ఉద్యోగుల జీతాలు, సంక్షేమ పథకాలకే ఖర్చు అవుతున్నాయి, రీ యింబర్స్ మెంట్ కు ఒక్క పైసా కూడా లేదని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క చెప్పడం సిగ్గుచేటు అన్నారు.. కాలేజీల బంద్‌ను ఆపి వెంటనే బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇక రాష్ట్రంలో తీవ్రంగా ఉన్న యూరియా కొరత, సంక్షోభానికి కాంగ్రెస్ పార్టీనే ప్రధాన కారణమన్నారు కేటీఆర్. రైతుల కోసం కేటాయించిన యూరియాను కాంగ్రెస్ నాయకులే బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకుంటున్నారని ఆరోపించారు. మిర్యాలగూడ కాంగ్రెస్ ఎమ్మెల్యే గన్‌మ్యాన్ ఒక లారీ లోడ్ యూరియాను ఎత్తుకుపోవడం రాష్ట్రంలో కాంగ్రెస్ నేతల దోపిడికి

(మిగతా 2వ పేజీలో)



## ముగిసిన హెల్త్ ఇన్నోవేషన్ సమ్మిట్ 2025

హైదరాబాద్: హెల్త్ ఆర్క్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్‌డబ్ల్యుఈ సెర్చ్ అండ్ హెల్త్ ఇన్నోవేషన్ సమ్మిట్ - 2025 సోమవారం ముగిసింది. హైదరాబాద్‌లో మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ సమ్మిట్‌లో 13 దేశాల నుండి 2,800 మందికి పైగా ప్రతినిధులు పాల్గొన్నారు. 62 మంది ప్రముఖులు, 42 అగ్రశ్రేణి సంస్థల ప్రతినిధులు పాల్గొని ఆరోగ్యరంగంలో వాస్తవ ప్రపంచ సాక్ష్యాలు, కృత్రిమ మేధస్సు, డిజిటల్ హెల్త్, ఇన్నోవేషన్ పై చర్చలు జరిపారు. ఈ సమ్మిట్‌ను రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, ఇండస్ట్రీస్ అండ్ లెజిస్లేటివ్ అఫైర్స్ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యరంగం, లైఫ్ సైన్సెస్ విప్లవాత్మక మార్పులకు లోనవుతున్న ఈ సమయంలో ఇలాంటి వేదిక

(మిగతా 2వ పేజీలో)

# ఫీజు చర్చలు సఫలం

**ఫీజు బకాయిల్లో రూ.600 కోట్లు వీలైనంత త్వరగా విడుదల చేస్తామన్న ప్రభుత్వం**

**మిగతా బకాయిలు భవిష్యత్తులో ఇస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడి**

**అంగీకరించిన కాలేజీల యాజమాన్యాలు.. సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటన**

**గత ప్రభుత్వం బకాయిలు చెల్లించలేదన్న సర్కారు.. హేతుబద్ధీకరణకు కమిటీ**



హైదరాబాద్: ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలనే డిమాండ్‌తో సమ్మెకు దిగిన ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలతో ప్రభుత్వం జరిపిన చర్చలు ఎట్టకేలకు ఫల ప్రదమయ్యాయి. ఇప్పటికే టోకెన్లు విడుదల చేసిన మొత్తంలో రూ.600 కోట్లు వీలైనంత త్వరగా విడుదల చేసేందుకు ప్రభుత్వం అంగీకరించింది. మిగిలిన బకాయిలను భవిష్యత్తులో చెల్లిస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. కాగా సమ్మె విరమిస్తున్నట్టు ప్రైవేటు కాలేజీల యాజమాన్యాల ప్రతినిధులు తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని ప్రైవేటు కాలేజీలు దాదాపు ఏడాదిగా ఆందోళన చేస్తున్నాయి. గత ఏడాది పరీక్షలు కూడా బహిష్కరిస్తామని హెచ్చరించాయి. అయితే అప్పట్లో అధికారులు నచ్చజెప్పారు. కానీ బకాయిలు విడుదల కాకపోవడంతో తాజాగా సోమవారం నుంచి అన్ని కాలేజీలను బంద్ చేస్తున్నట్టు యాజమాన్యాలు నోటీసు ఇచ్చాయి. దీంతో ప్రభుత్వం వారిని చర్చలకు ఆహ్వానించింది. ఆదివారం మొదలైన చర్చలు సోమవారం రాత్రి వరకు కొనసాగాయి. తర్జనభర్జనలు, వాదోపవాదాల తర్వాత ఎట్టకేలకు చర్చలు

(మిగతా 2వ పేజీలో)




## బండి సంజయ్‌పై పరువునష్టం దావా వేసిన కెటిఆర్




## ఫీ రీయింబర్స్‌లో కాంగ్రెసోళ్లకు 20 శాతం కమీషన్లు :: కవిత

## కారు బోల్తా.. ఇన్ఫోసిస్ ఉద్యోగి మృతి



హైదరాబాద్: పెద్ద అంబర్‌పేట్ సమీపంలోని ఔటర్ రింగ్ రోడ్డుపై కారు? బోల్తాపడింది. ఈ ఘటనలో ఇన్ఫోసిస్ ఉద్యోగి మృతిచెందింది. మృతురాలిని సౌమ్యరెడ్డిగా గుర్తించారు. ఇన్ఫోసిస్ ఉద్యోగులు సరళ మైసమ్మ టెంపుల్ వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఏడుగురికి తీవ్ర గాయాలు కాగా, వారిని ఆసుపత్రికి తరలించారు. బొంగులూరు గేట్ నుంచి పోచారం వైపు వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.




## ఆరోగ్యశ్రీ సేవలపై గందరగోళం

**నేటి అర్ధరాత్రి నుంచి సేవలు బంద్ చేస్తామన్న ఆస్పత్రులు**

**బకాయిల్లోరూ.100 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం**

**బంద్ కొనసాగింపుపై యాజమాన్యాల్లో భిన్నాభిప్రాయాలు**

**సేవలు నిలిపివేస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడి ప్రకటన**

హైదరాబాద్: రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ సేవలపై గందరగోళం నెలకొంది. బకాయిలు చెల్లించని కారణంగా మంగళవారం అర్ధరాత్రి నుంచి సేవలను నిలిపివేస్తున్నట్టు ఆరోగ్యశ్రీ

(మిగతా 2వ పేజీలో)

# దేశంలోని చొరబాటుదారులను వెనక్కి పంపుతాం

పూర్ణియా: దేశంలోని చొరబాటుదారులందర్నీ తమ ప్రభుత్వం వెనక్కి పంపుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రాష్ట్రీయ జనతా దళ్ , కాంగ్రెస్ పార్టీలు రెండూ బిహార్ ఐడెంటిటీని ప్రమాదంలో పడేస్తున్నాయని విమర్శించారు. ఆర్జేడీ-కాంగ్రెస్ హయాంలో బిహార్ ఇబ్బందుల పాలైందని అన్నారు. పూర్ణియాలో సోమవారం నాడు పలు ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. బిహార్ అభివృద్ధిని చూసి కాంగ్రెస్, ఆర్జేడీ ఓర్వలేకున్నాయని, అందువల్లే అనవసరమైన అంశాలను లేవనెత్తుతున్నాయని ఎద్దేవా చేశారు. అయితే బిహార్ ప్రజలు, ముఖ్యంగా మహిళలు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు గట్టి సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ‘ఈ రోజు సీమాంచల్, ఈస్టర్న్ ఇండియాలో డొమోగ్రాఫిక్ సంక్షోభం తలెత్తింది. బిహార్, బెంగాల్, అస్సాం, చాలా రాష్ట్రాలు తమ ఆడకూతుళ్లు, సోదరీమణుల భద్రతపై

(మిగతా 2వ పేజీలో)





## భారీ టారిఫ్‌ల వేళ ఢిల్లీకి అమెరికా ప్రతినిధి...

మంగళవారం నుంచి వాణిజ్య చర్చలు

చర్చల కోసం ఢిల్లీకి చేరుకోనున్న అమెరికా ప్రతినిధి బ్రెండన్ లించ్

భారీ టారిఫ్‌ల నేపథ్యంలో కీలక భేటీ

వ్యవసాయ, డెయిరీ రంగాలపై అమెరికా డిమాండ్లకు భారత్ అభ్యంతరం

టారిఫ్‌ల మధ్యనే... స్నేహబంధంపై ట్రంప్, మోదీ సానుకూల వ్యాఖ్యలు

# రీయింబర్స్‌మెంట్ విషయంలో ప్రభుత్వ అలసత్వాన్ని తీవ్రంగా ఖండించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

నిలువెత్తు నిదర్శనమన్నారు. ఒక గన్ మ్యాన్ లారీ లోడ్ యూరియా ఎత్తుకుపోతే ఇక కాంగ్రెస్ నాయకులు, మంత్రులు ఎంత దోచుకుంటున్నారో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. గత ముఖ్యమంత్రులైన ఎన్టీఆర్,చంద్రబాబు, వైఎస్ఆర్, రోశయ్యలు ప్రవేశపెట్టిన కొన్ని పథకాలను కేసీఆర్ కొనసాగించారని కేటీఆర్ గుర్తుచేశారు. అయితే కేసీఆర్ పేరు ఉందన్న ఏకైక కారణంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నో మంచి పథకాలను నిలిపివేసిందని ఆరోపించారు. కేసీఆర్ కిట్లు, బతుకమ్మ చీరలు, రంజాన్ తోఫాలు అన్నింటినీ ఆపేశారని చెప్పారు. ప్రజా సమస్యలను పరిష్కరించకుండా కాంగ్రెస్ నాయకులు అందినకాడికి దోచుకుతింటున్నారని మండిపడ్డారు. అప్పులు చేయకుండా ఆదాయం పెంచి పాలన చేస్తామని ఎన్నికల ప్రచారంలో చెప్పుకున్న కాంగ్రెస్ నేతలు అధికారంలోకి వచ్చిన 24 నెలల్లో ఒక్క హామీ కూడా అమలు చేయలేకపోయారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి నిర్వాకంతో ఊర్లలో అత్తా, కోడళ్ల మధ్య కొత్త పంచాయతీలు మొదలైనయన్నారు. హైదరాబాద్‌లో పట్టపగలే దోపిడీలు, అత్యాచారాలు జరుగుతున్నాయని, క్రైమ్ రేట్ విపరీతంగా పెరిగిందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలపై ప్రేమ ఉంటే వర్షాలతో ఇబ్బందులు పడుతున్న ప్రాంతాలకు మంత్రులు పోవాలి కాని ఉప ఎన్నికల ప్రచారంలో తిరగొద్దన్నారు. కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావాలని తెలంగాణలోని ప్రతీ ఒక్కరు కోరుకుంటున్నారన్న కేటీఆర్, గులాబీ జైత్రయాత్ర జూబ్లీహిల్స్ ఉపఎన్నికతోనే మొదలవ్వాలన్నారు. తెలంగాణ దివాలా తీసింది, ఎయిడ్స్ పేషెంట్, క్యాన్సర్ పేషెంట్ అంటూ రేవంత్ రెడ్డి రాష్ట్రం పరువు తీస్తున్నాడని కేటీఆర్ విమర్శించారు. చివరి శ్వాస వరకు ప్రజాసేవలోనే ఉన్న మాగంటి గోపీనాథ్ సేవలను గుర్తు చేసుకున్న కేటీఆర్, తామంతా కార్యకర్తలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పీజేఆర్, కేసీఆర్ పోరాట స్ఫూర్తితో



బీఆర్ఎస్ కార్యకర్తలు పనిచేయాలని కోరారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే తమ ఇంటిని కూల్చివేసేందుకు పర్మిషన్ ఇచ్చినట్టే అన్న విషయాన్ని ప్రజలకు తెలియచేయాలని కార్యకర్తలకు సూచించారు. జీవో నెంబర్ 58, 59 కింద లక్ష మందికి కేసీఆర్ పట్టాలిచ్చారని, కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వేల మంది ఇళ్లను కూలగొట్టిందని కేటీఆర్ ఆరోపించారు. ఆరు గ్యారెంటీలు ఇవ్వకుండా మోసం చేసినందుకు, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకుండా విద్యార్థులను, వారి తల్లిదండ్రులను గోస పెడుతున్నందుకు, హైదరాబాద్‌ను ఆగం చేసినందుకు కాంగ్రెస్ పార్టీకి జూబ్లీహిల్స్ ప్రజలు బుద్ధి చెప్పాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. జూబ్లీహిల్స్ లో ఘన విజయం సాధించి మాగంటి గోపీనాథ్ కు నివాళి అర్పించాలని కోరారు.

# ఫీజు చర్చలు సఫలం

ఫలప్రదంగా ముగిశాయి. అనంతరం మంత్రులు, యాజమాన్య సంఘాల ప్రతినిధులతో కలిసి భట్టి విక్రమార్క విలేకరులతో మాట్లాడారు.

**ఇది మాకెంతో ప్రాధాన్యతాంశం: డిప్యూటీ సీఎం**

ఫీజు రీయింబర్స్‌మెంట్ కాంగ్రెస్ ప్రభుత్వానికి అత్యధిక ప్రాధాన్యత కలిగిన అంశమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. పేద వర్గాల విద్యకు చేయూతనిచ్చే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చిందని, దీన్ని తాము కొనసాగిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం ఈ పథకాన్ని ఛిన్నాభిన్నం చేసిందని, బకాయిలు చెల్లించలేదని విమర్శించారు. వారు వారసత్వంగా ఇచ్చిన బకాయిలు తమకు భారంగా మారాయన్నారు. అయితే విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కాలేజీల యాజమాన్యాలతో సంప్రదింపులు జరిపామని, చర్చలు సానుకూలంగా ముగిసాయని తెలిపారు. ప్రభుత్వానికి సహకరించి సమ్మె విరమించిన ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలకు డిప్యూటీ సీఎం కృతజ్ఞతలు తెలిపారు. కాలేజీల యాజమాన్యాలతో సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం భట్టి. చిత్రంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్ బాబు, సీఎస్ రామకృష్ణారావు ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను హేతుబద్ధీకరించాలని ప్రభుత్వం భావిస్తోందని, దీన్ని పరిశీలించేందుకు ప్రత్యేకంగా ఓ కమిటీని వేస్తున్నట్టు ప్రకటించారు. ఇప్పటికే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించామని, త్వరలోనే ఆదేశాలు వెలువడతాయని వెల్లడించారు. హేతుబద్ధీకరణలో యాజమాన్యాలు, మేధావుల ఆలోచనలను పరిగణనలోకి తీసుకుంటామని చెప్పారు.



**డిగ్రీ, పీజీ కాలేజీల అసంతృప్తి!**

చర్చలపై ఇంజనీరింగ్ కాలేజీలు సంతృప్తి వ్యక్తం చేస్తే పీజీ, డిగ్రీ కాలేజీల యాజమాన్య ప్రతినిధులు మాత్రం అసంతృప్తితో ఉన్నట్టు సమాచారం. మీడియా సమావేశానికి కూడా వారు దూరంగా ఉన్నారు. తమ బకాయిల విషయంలో ప్రభుత్వం ఎలాంటి హామీ ఇవ్వలేదని, కాలేజీలు నడపాలా? సమ్మెకు వెళ్లాలా? అనే దానిపై మంగళవారం నిర్ణయం తీసుకుంటామని ఆయా కాలేజీల ప్రతినిధులు తెలిపారు. చర్చల్లో ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డితో పాటు విద్యాశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# భారీ టారిఫ్‌ల వేళ ఢిల్లీకి అమెరికా ప్రతినిధి

**మంగళవారం నుంచి వాణిజ్య చర్చలు**

**చర్చల కోసం ఢిల్లీకి చేరుకోనున్న అమెరికా ప్రతినిధి బ్రెండన్ లించ్**

**భారీ టారిఫ్‌ల నేపథ్యంలో కీలక భేటీ**

**వ్యవసాయ, డెయిరీ రంగాలపై అమెరికా డిమాండ్లకు భారత్ అభ్యంతరం**

**టారిఫ్‌ల మధ్యనే... స్నేహబంధంపై ట్రంప్, మోదీ సానుకూల వ్యాఖ్యలు**



ఒకవైపు భారీ టారిఫ్‌లతో అమెరికా ఒత్తిడి పెంచుతుండగా, మరోవైపు ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలను మెరుగుపరిచేందుకు కీలక చర్చలు జరగనున్నాయి. భారత్, అమెరికాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై తదుపరి దశ చర్చల కోసం అమెరికా ముఖ్య ప్రతినిధి సోమవారం రాత్రి భారత్‌కు చేరుకోనున్నారు. చర్చలు మంగళవారం ప్రారంభం కానున్నాయి. ఈ చర్చల్లో అమెరికా తరపున దక్షిణ, మధ్య ఆసియా వ్యవహారాల సహాయ వాణిజ్య ప్రతినిధి బ్రెండన్ లించ్ పాల్గొననుండగా, భారత్ తరఫున వాణిజ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ ప్రాతినిధ్యం వహించనున్నారు. తాత్కాలిక వాణిజ్య ఒప్పందంపై గత కొన్ని నెలలుగా సంప్రదింపులు జరుగుతున్నప్పటికీ, కొన్ని అంశాల్లో పురోగతి సాధించాల్సి ఉంది. ముఖ్యంగా వ్యవసాయ, డెయిరీ రంగాలను విదేశీ పోటీకి అందుబాటులో ఉంచాలన్న అమెరికా డిమాండ్‌పై భారత అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేశంలో అత్యధిక జనాభాకు జీవనాధారమైన ఈ రంగాలు సున్నితమైనవని వారు స్పష్టం చేస్తున్నారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న 'రెసిప్రోకల్ టారిఫ్' విధానం ఈ చర్చలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. తొలుత భారత ఉత్పత్తులపై 25 శాతం సుంకాలు విధించిన ట్రంప్, రష్యా నుంచి భారత్ చమురు దిగుమతులు కొనసాగించడాన్ని కారణంగా చూపుతూ వాటిని 50 శాతానికి పెంచారు. ఈ కొత్త టారిఫ్‌లు ఆగస్టు 27 నుంచి అమల్లోకి వచ్చాయి. ఈ వాణిజ్య ఉద్రిక్తతల మధ్య కూడా ఇరు దేశాల అధినేతలు సానుకూల దృక్పథంతో మాట్లాడటం గమనార్హం. తమ సంబంధాలపై ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ప్రధాని నరేంద్ర మోదీ స్వాగతించారు. "అధ్యక్షుడు ట్రంప్ అభిప్రాయాలను నేను పూర్తిగా గౌరవిస్తున్నాను. భారత్-అమెరికా మధ్య సానుకూలమైన సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం ఉంది" అని మోదీ 'ఎక్స్'లో పేర్కొన్నారు. మరోవైపు, ట్రంప్ కూడా భారత్-యూఎస్ బంధాన్ని "చాలా ప్రత్యేకమైనది" అని అభివర్ణించారని, తాము ఎప్పటికీ మిత్రులుగా ఉంటామని, "ఆందోళన చెందాల్సిన అవసరం ఏమీ లేదు" అని పేర్కొన్నారు.

# నేపాల్... అంతా స్వయం కృతాపరాధమే

నేపాల్.. ప్రపంచంలో ఏకైక హిందూ దేశం. రాచరికం నుంచి ప్రజాస్వామ్యంగా పరిణామం చెందినా ఇప్పటికీ అక్కడ సుస్థిర ప్రభుత్వం లేదు. కేవలం 3.5 కోట్ల జనాభాకు సుస్థిర పాలన అందించడంలో అక్కడి నేతలు విఫలమవుతున్నారు. కేవలం వ్యక్తిగత ప్రయోజనాల కోసమే అధికారాన్ని వాడుకుంటున్నారు. ఆర్థికంగా, రాజకీయంగా ఎదుగుతున్నారు. అక్రమాలకు పాల్పడుతున్నారు. ఇక వీరి పిల్లలు వేసే వేషాలు మామూలుగా ఉండడం లేదు. తమ తల్లిదండ్రుల సంపాదించిన సొమ్ముతో విదేశాల్లో విలాసాలు చేస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా చెలరేగిన ఆందోళనలు ఆ దేశ రాజకీయాల్లో ఒక కొత్త అధ్యాయాన్ని రాస్తున్నాయి. జనరేషన్ జెడ్ (జెన్ జెడ్) నేతృత్వంలో మొదలైన ఈ పోరాటం, అవినీతి, ఆర్థిక అసమానతలపై దృష్టి సారించడంతో ప్రభుత్వాన్ని కూల్చివేసింది. సోషల్ మీడియా నిషేధం ఈ తిరుగుబాటుకు ఊపందుకునేలా చేసింది, ఫలితంగా ప్రధాని కేపీ శర్మ ఓలీ రాజీనామా చేశారు. ఈ సంఘటనలు యువత ఆగ్రహాన్ని, ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని, సామాజిక మార్పు అవసరాన్ని సూచిస్తున్నాయి.నేపాల్‌లో యువత నిరుద్యోగం ఒక ప్రధాన సమస్యగా మారింది. 15%-%24 సంవత్సరాల దాటిన యువతలో 20.8% మంది నిరుద్యోగులుగా ఉన్నారు, ఇది వారిని విదేశాలకు వలసలు వెళ్లేలా చేస్తోంది. దేశంలో చేరుకున్న వార్షిక ఆదాయం సగటున 1,400 డాలర్లు మాత్రమే, 20% ప్రజలు దారిద్ర్య రేఖకు దిగువన జీవిస్తున్నారు. ఈ నేపథ్యంలో, రాజకీయ నేతల కుటుంబాలు విలాసవంతమైన జీవితాలు గడపడం యువతలో ఆగ్రహాన్ని రేకెత్తించింది. ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ నివేదికల ప్రకారం, నేపాల్ ఆసియాలో అవినీతి ఎక్కువగా ఉన్న దేశాల్లో ఒకటి. ఈ అసమానతలు యువతను రోధాలకు దూరం చేసి, పొలిటికల్ 'నెపో కిడ్స్' (నెపోటిజం పిల్లలు)పై దృష్టి పెట్టేలా మార్చాయి.గత వారాల్లో, సోషల్ మీడియాలో 'నెపో కిడ్స్' ట్రెండ్ వైరల్ అయింది. ఇది రాజకీయ నేతల పిల్లల విలాస జీవనశైలిని టార్గెట్ చేసింది. మాజీ మంత్రి కుమార్తె శ్రింఖల ఖటీవాడ, మాజీ ప్రధాని కోడలు శివానా శ్రేష్ఠ, ప్రచండ మనవరాలు స్మితా దహాల్ వంటి వారి ఖరీదైన దుస్తులు, విదేశీ పర్యాటనలు, లగ్జరీ వస్తువులు ఎక్స్‌పోజ్ అయ్యాయి. #NepoBabiesNepal హ్యాష్‌ట్యాగ్ మిలియన్ల వ్యూస్ సాధించింది, ఇది యువత ఆగ్రహాన్ని డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లకు మార్చింది. ఈ క్యాంపెయిన్ టిక్‌టాక్, ఇన్‌స్టాగామ్, ఎక్స్ వంటి సైట్లలో వ్యాపించి, సామాన్య ప్రజల బాధలతో పోల్చి సెటైర్‌లు, వీడియోలు సృష్టించింది. దీని పరిణామంగా, కొందరు తమ అకౌంట్లు మూసివేశారు, మరికొందరు ఆన్‌లైన్ యాక్టివిటీ ఆపేశారు.మీడియా నిషేధం (26 ప్లాట్‌ఫారమ్‌లపై) ఈ ట్రెండ్‌ను అడ్డుకోవడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యగా కనిపించింది.



కానీ ఇది యువతను రోధాలకు దారి తీసింది. సెప్టెంబర్ 8న కాఠ్మండూలో మొదలైన నిరసనలు పార్లమెంట్ భవనంపై దాడులు, మంత్రుల ఇళ్లపై దాడులుగా మారాయి. పోలీసులు టియర్ గ్యాస్, రబ్బర్ బులెట్లు, లైవ్ ఫైరింగ్ ఉపయోగించడంతో 19%-%31 మంది మరణించారు, వేలాది మంది గాయపడ్డారు. ప్రభుత్వం సైన్యాన్ని రంగంలోకి దించి, కర్ఫ్యూ విధించింది, ఇది హింసను మరింత పెంచింది. ఈ ఘటనలు యువత ఆందోళనలను అవినీతి వ్యతిరేక పోరాటంగా మాత్రమే కాకుండా, ప్రభుత్వ దమనపరమైన విధానాలపై తిరుగుబాటుగా మార్చాయి.హింసాత్మక ఆందోళనలు ప్రధాని కేపీ శర్మ ఓలీని రాజీనామా చేయించాయి. ఇది దశాబ్దాల్లో అరుదైన మార్పును తీసుకొచ్చింది. అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ మధ్యవర్తిత్వం చేస్తూ, యువత నేతలతో చర్చలు జరుపుతున్నారు. సైన్యం పహారా విధించి, రాజ్యాంగపరమైన పరిష్కారాలు కోరుతోంది. యువత డిమాండ్లు: అవినీతి విచారణలు, రాజ్యాంగ మార్పులు, మరణించినవారి కుటుంబాలకు సహాయం, ఆస్తులపై దర్యాప్తు. మాజీ చీఫ్ జస్టిస్ సుశీలా కార్కి ఇంటరిమ్ పీఎంగా ఎంపిక అయినట్లు ట్రెండింగ్, ఇది యువత ఆశలకు కొత్త ఆకారాన్ని ఇస్తోంది.

## ముగిసిన హెల్త్ ఇన్నోవేషన్ సమ్మిట్ 2025

అత్యంత సమయోచితమైందన్నారు. గ్లోబల్ నిపుణులను ఒకే వేదికపైకి తీసుకువచ్చిన హెల్త్ ఆర్క్ బృందం అభినందనీయమని పేర్కొన్నారు. మాజీ భారత శాశ్వత ప్రతినిధి, ప్రస్తుత కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ డీన్ రాయబారి సయ్యద్ అక్బరుద్దీన్ ఔషధరంగం, లైఫ్‌సైన్సెస్ రంగాల అగ్రనేతలతో జరిగిన ప్రత్యేక సమావేశంలో ప్రసంగించారు. ఆయన ప్రస్తుత జియోపాలిటికల్ క్లిష్ట పరిస్థితులు, వాటి వ్యాపార ప్రభావం పై ప్రసంగిస్తూ మారుతున్న ప్రపంచ సమీకరణలు రంగంపై చూపుతున్న అవకాశాలు, సవాళ్లను విశ్లేషించారు. స్విట్జర్లాండ్ మాజీ అసెంబ్లీ సభ్యులు ఆదిత్య ఎల్లిపెద్ది గ్లోబల్ హెల్త్‌కేర్ ఇన్నోవేషన్‌లో భారత జీసీసీల పాత్ర పై ప్రసంగించారు. భారత గ్లోబల్ కెపబిలిటీ సెంటర్ల వ్యూహాత్మక ప్రాముఖ్యతను ఆయన హైలైట్ చేశారు. సమ్మిట్‌లో ముఖ్యమైన జీసీసీల్లో లైఫ్‌సైన్సెస్, హెల్త్‌కేర్ రంగాల చర్చల్లో అగ్రనేతలు పాల్గొన్నారు. ఈ ప్యానెల్‌లో మోహిన్ హింగ్రా, నిలయ్ శాస్త్రి, మహేష్ నటరాజన్ తదితరులు ఉన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆటోమేషన్ వల్ల గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు ఎలా మారుతున్నాయో వివరించారు. ఇవి కేవలం ఆపరేషనల్ సామర్థ్యాలకే కాకుండా ఆర్అండ్‌డి క్లినికల్ ట్రయల్స్, పేషెంట్ అవుట్‌కమ్స్‌లో ఇన్నోవేషన్‌ను ముందుకు తీసుకెళుతున్నాయని, హెడ్ కౌంట్ ఆధారిత మోడల్స్ నుండి నాలెడ్జ్-డ్రివన్, ఇంపాక్ట్-డ్రివన్ గ్రోత్ వైపు మార్పు స్పష్టమవుతోందని ప్యానెల్ అభిప్రాయపడ్డారు. హెల్త్ ఆర్క్ సిఈఓ డాక్టర్ పురవ్ గాంధీ, హెల్త్ ఆర్క్ కో ఫౌండర్ సుదీప్ కృష్ణ నాయకత్వంలో జానక్ జోషి, జూలీ క్రోమెన్‌హోక్ సహాధ్యక్షులుగా 25 ప్రత్యేక సెషన్లు నిర్వహించారు. వీటిలో ఆర్‌డబ్లుఈ వినియోగం, రెగ్యులేటరీ ఫ్రేమ్‌వర్క్, ఏఐ ఆధారిత క్లినికల్ రీసెర్చ్, డీసెంట్రలైజ్డ్ ట్రయల్స్ వంటి అంశాలపై చర్చలు జరిగాయి. సమ్మిట్‌లో నిపుణులు ఏఐ, ఆర్‌డబ్లుఈ వల్ల క్లినికల్ ట్రయల్స్ వేగవంతమవుతున్నాయని, డేటా నాణ్యత మెరుగుపడుతోందని, పేషెంట్ రిక్రూట్‌మెంట్ సమర్థవంతంగా జరుగుతోందని చెప్పారు. అలాగే డేటా బయాస్, ఇంటరాపరబిలిటీ, రెగ్యులేటరీ కంప్లయెన్స్ వంటి సవాళ్లను అధిగమించాల్సిన అవసరాన్ని కూడా ప్రస్తావించారు. మూడు రోజుల చర్చల అనంతరం భారత్ గ్లోబల్ హెల్త్‌కేర్ ఇన్నోవేషన్ హబ్‌గా ఎదుగుతోందని స్పష్టమైంది. టెక్నాలజీ, డేటా, మల్టీడిసిప్లినరీ సహకారం ద్వారానే పేషెంట్-సెంట్రిక్ కేర్ సాధ్యమని ఈ సమ్మిట్ మరోసారి నిరూపించింది.

## బండి సంజయ్‌పై పరువునష్టం దావా వేసిన కెటిఆర్

హైదరాబాద్: ఆడబిడ్డల చదువులను కాంగ్రెస్ కమీషన్ల సర్కారు కాలరాస్తోందని ఎంఎల్ సి కవిత మండిపడ్డారు. ఉద్దేశపూర్వకంగా ఫీ రీయింబర్స్ మెంట్ బకాయిలను తెలంగాణ ప్రభుత్వం ఎగవేస్తుందని దుయ్యబట్టారు. సోమవారం ఆమె తన ట్విట్టర్ లో ట్వీట్ చేశారు. 20 శాతం కమీషన్లు ఇస్తేనే రీయింబర్స్ మెంట్ బకాయిలు ఇస్తామని ప్రభుత్వంలోని కొందరు డిమాండ్ చేస్తున్నారని%ా% దీంతో కాలేజీల యాజమాన్యాలు ఆవేదన చెందుతున్నాయని ఆరోపణలు చేశారు. కమీషన్ల కోసమే బకాయిలు ఏళ్లకేళ్లుగా పెండింగ్ లో పెట్టారని, ఇప్పటికే కాలేజీలు నడపలేక యాజమాన్యాలు ఆర్థికంగా చితికిపోయాయని వివరించారు. కాలేజీలు మూతపడితే చదువుకు ఆడబిడ్డలు దూరం కానున్నారని ఆవేదని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ రాజ్యం తెస్తామని గప్పాలు కొట్టి ఆడబిడ్డలను చదువులకు దూరం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

## ఫీ రీయింబర్స్‌మెంట్‌లో కాంగ్రెసోళ్లకు 20 శాతం కమీషన్లు: కవిత

హైదరాబాద్: ఆడబిడ్డల చదువులను కాంగ్రెస్ కమీషన్ల సర్కారు కాలరాస్తోందని ఎంఎల్ సి కవిత మండిపడ్డారు. ఉద్దేశపూర్వకంగా ఫీ రీయింబర్స్ మెంట్ బకాయిలను తెలంగాణ ప్రభుత్వం ఎగవేస్తుందని దుయ్యబట్టారు. సోమవారం ఆమె తన ట్విట్టర్ లో ట్వీట్ చేశారు. 20 శాతం కమీషన్లు ఇస్తేనే రీయింబర్స్ మెంట్ బకాయిలు ఇస్తామని ప్రభుత్వంలోని కొందరు డిమాండ్ చేస్తున్నారని%ా% దీంతో కాలేజీల యాజమాన్యాలు ఆవేదన చెందుతున్నాయని ఆరోపణలు చేశారు. కమీషన్ల కోసమే బకాయిలు ఏళ్లకేళ్లుగా పెండింగ్ లో పెట్టారని, ఇప్పటికే కాలేజీలు నడపలేక యాజమాన్యాలు ఆర్థికంగా చితికిపోయాయని వివరించారు. కాలేజీలు మూతపడితే చదువుకు ఆడబిడ్డలు దూరం కానున్నారని ఆవేదని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ రాజ్యం తెస్తామని గప్పాలు కొట్టి ఆడబిడ్డలను చదువులకు దూరం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

## ఆరోగ్యశ్రీ సేవలపై గందరగోళం

నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ ప్రకటించింది. అయితే ఈ ప్రకటన వెలువడిన తర్వాత సోమ వారం ప్రభుత్వం రూ.100 కోట్లు విడుదల చేయడంతో ఆస్పత్రుల యాజమాన్యాలు పునరాలోచనలో పడినట్లు తెలిసింది. కొన్ని యాజమాన్యాలు బంద్ కొనసాగించాలని భావిస్తుండగా, ప్రభుత్వంతో గొడవ ఎందుకు అనే ధోరణిలో మరికొన్ని యాజమాన్యాలు ఉన్నట్లు సమాచారం. అయితే అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ రాకేష్ మాత్రం మంగళవారం అర్ధరాత్రి నుంచి సేవలు నిలిపివేస్తామని తెలిపారు. ఆరోగ్య శ్రీ బకాయిలు చెల్లించని ప్రభుత్వ వైఖరికి నిరసనగా సెప్టెంబర్ 1 నుంచి సేవలు నిలిపివేస్తున్నట్టు గత నెల 25న నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ ప్రకటించింది. అయితే ప్రభుత్వం పిలిపించి మాట్లాడడంతో పాటు బకాయిలు చెల్లిస్తామంటూ హామీ ఇవ్వడంతో సేవల నిలిపివేత నిర్ణయాన్ని ఉపసంహరించుకుంది. అయితే నెల మొదటి వారంలో ప్రభుత్వానికి సంబంధించిన ఇతర చెల్లింపుల నేపథ్యంలో ఆరోగ్యశ్రీ బకాయిల విడుదల కుదర్లేదు. దీంతో హాస్పిటల్స్ అసోసియేషన్ తాజాగా మరోసారి అల్టిమేటం ఇచ్చింది. అయితే ప్రభుత్వం రూ.100 కోట్లు విడుదల చేయడంతో ఏం చేయాలనే దానిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నట్టు సమాచారం. రూ.1,400 కోట్ల బకాయిలు ఉంటే రూ.100 కోట్లు ఇస్తే ఎలా అని డాక్టర్ రాకేష్ ప్రశ్నించారు.

## దేశంలోని చొరబాటుదారులను వెనక్కి పంపుతాం



ఆందోళనగా ఉన్నాయి. అందుకోసమే ఎర్రకోట నుంచి నేను డెమోగ్రఫీ మిషన్‌ను ప్రకటించాను. కానీ ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్, ఆర్జేడీలు చొరబాటుదారులకు కొమ్ముకాస్తూ నిస్సిగ్గుగా నినాదాలు చేస్తున్నాయి. బయట దేశాల నుంచి వచ్చిన చొరబాటుదారులను కాపాడేందుకు యాత్రలు తీస్తున్నాయి' అని మోదీ విరుచుకుపడ్డారు. సొంత కుటుంబాల గురించి మాత్రమే ఆర్జేడీ, కాంగ్రెస్ నేతలు ఆలోచిస్తారని, తాము మాత్రం 'సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్'నే విశ్వసిస్తామని మోదీ చెప్పారు. జీఎస్‌టీ సంస్కరణలపై ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రస్తావిస్తూ, దేశవ్యాప్తంగా గణనీయంగా తగ్గిన జీఎస్‌టీ సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి వస్తుందన్నారు. ప్రజల పొదుపు పట్ల తనకున్న చిత్తశుద్ధి కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. జీఎస్‌టీ తగ్గింపుల కారణంగా వంటింటి ఖర్చులు చాలా వరకూ తగ్గుతాయని వివరించారు. టూత్‌పేస్ట్ నుంచి సబ్బులు, షాంపూలు, నెయ్యి, ఇతర ఆహార పదార్థాల ధరలు తగ్గుతాయని చెప్పారు. పేద ప్రజల సంక్షేమానికి తమ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

# సంపాదకీయం

## అసహనం పరాకాష్ఠకు

'భారత రాజ్యాంగాన్ని చూసి గర్విస్తున్నాం' ..నేపాల్ పరిణామాల నేపథ్యంలో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్ చేసిన వ్యాఖ్య ఇది. రాజ్యాంగాన్ని చూసి మాత్రమే కాదు, అంతటి మహోన్నత రాజ్యాంగాన్ని రచించి మనకు అందించిన రాజ్యాంగ నిర్మాతలను... 'భారత రాజ్యాంగాన్ని చూసి గర్విస్తున్నాం' ..నేపాల్ పరిణామాల నేపథ్యంలో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్ చేసిన వ్యాఖ్య ఇది. రాజ్యాంగాన్ని చూసి మాత్రమే కాదు, అంతటి మహోన్నత రాజ్యాంగాన్ని రచించి మనకు అందించిన రాజ్యాంగ నిర్మాతలను చూసి కూడా గర్వించాలి కదా? భిన్న మతాలు, భిన్న జాతులతో కూడిన మన దేశం భిన్నత్వంలో ఏకత్వంతో అప్రతిహతంగా సాగిపోవడానికి వారు అందించిన రాజ్యాంగమే ప్రాతిపదిక కదా? రాజ్యాంగం ఎంత గొప్పదైనా దాన్ని పరిరక్షించాల్సిన వ్యవస్థల అధిపతులు మంచివాళ్లు కాకపోతే పరిస్థితి ఏమిటి? శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్ పరిణామాల తర్వాత మన దేశంలో కూడా ఇలాంటి పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందా? అన్న అనుమానం కొందరిలోనైనా ఏర్పడటం ఆందోళన కలిగిస్తోంది. శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్‌లో రాజ్యాంగం లోపభూయిష్టంగా ఉందని కాదు.. పాలకులు బాధ్యతారహితంగా, రాజ్యం వీరభోజ్యం అన్నట్టుగా వ్యవహరించడం వల్ల అవినీతి, అరాచకాలు పెచ్చరిల్లి ప్రజల్లో అసహనం పరాకాష్ఠకు చేరింది. ఫలితమే ప్రజాగ్రహం పెల్లుబికి పాలకులు దేశం విడిచి పారిపోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ దుస్థితి వెనుక అమెరికా హస్తమో లేక మరొకరి హస్తమో ఉందని చెప్పుకోవచ్చు కానీ ప్రభుత్వాల పట్ల ప్రజల్లో అసంతృప్తి గూడుకట్టుకొని ఉండకపోతే తిరుగుబాట్లు చోటుచేసుకోవు. మన పొరుగు దేశాలైన శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్‌తో మన దేశాన్ని ఏ విధంగానూ పోల్చలేము. భిన్న జాతులు, భిన్న మతాలు, భిన్న సంస్కృతుల కలబోతగా ఉన్న మన దేశంలో ప్రభుత్వాలపై ఈ రూపంలో తిరుగుబాట్లు అసాధ్యం. అలా జరగాలని కూడా కోరుకోకూడదు. మన ప్రజాస్వామ్య వ్యవస్థ అనేక పరీక్షలకు నిలబడి పరిపక్వత చెందింది. ప్రజలు కూడా ఎప్పటికప్పుడు విజ్ఞత ప్రదర్శించి హద్దులు మీరిన పాలకులకు ఎన్నికల సందర్భంగా బ్యాలెట్ ద్వారా కర్రు కాల్చి వాత పెడుతున్నారు. అయితే ఏ సందర్భంలో కూడా కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రజల తీర్పు ఒకే రకంగా ఉండకపోవడం మన విశిష్టత. ఉదాహరణకు, ఎమర్జెన్సీనే తీసుకుందాం. నాటి ప్రధాని ఇందిరాగాంధీ తన అధికారానికి ముప్పు ఏర్పడుతోందని గ్రహించి దేశంలో అత్యవసర పరిస్థితిని విధించారు. ఫలితంగా లభించిన అపరిమిత అధికారాలతో అధికార యంత్రాంగం ప్రజలను హింసించింది. భావ ప్రకటనా స్వేచ్ఛను హరించివేశారు. అయితే ఉత్తరాది రాష్ట్రాలతో పోల్చితే దక్షిణాది రాష్ట్రాలలో ఎమర్జెన్సీ ప్రభావం తక్కువగా ఉండింది. ఈ కారణంగా ఉత్తరాదిలో తుడిచిపెట్టుకుపోయిన కాంగ్రెస్ పార్టీ దక్షిణాదిన కొంత మేరకు నిలదొక్కుకోగలిగింది. అత్యవసర పరిస్థితి నాటి దురాగతాలను కూడా ప్రజలు ఎన్నికల వరకు భరించి బ్యాలెట్ ద్వారా ఇందిరాగాంధీకి గుణపాఠం చెప్పారు. అంతేగానీ ప్రభుత్వంపై తిరుగుబాటు చేయలేదు. 1984లో తెలుగునాట చోటుచేసుకున్న అధికార దుర్వినియోగాన్నే తీసుకుందాం. మెజారిటీ శాసనసభ్యుల మద్దతు కలిగి ఉన్న ఎన్టీఆర్‌ను తొలగించి నాదెండ్ల భాస్కరరావును ముఖ్యమంత్రిగా అప్పటి ఉమ్మడి రాష్ట్ర గవర్నర్ రాంలాల్ నియమించారు. ఇది కూడా నాటి ప్రధాని ఇందిరాగాంధీ ప్రోద్బలంతోనే జరిగింది. ఎన్నికల్లో గెలుపొంది అధికారంలోకి వచ్చిన ఎన్టీఆర్‌ను అన్యాయంగా, అక్రమంగా తొలగించడాన్ని జీర్ణించుకోలేని తెలుగు ప్రజలు శ్రీకాకుళం నుంచి ఆదిలాబాద్ వరకు ఆందోళన చేపట్టారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం ఊపందుకోవడంతో గవర్నర్ రాంలాల్ తన పదవికి రాజీనామా చేయవలసి వచ్చింది. ఇందిరాగాంధీ దిగివచ్చి ఎన్టీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా నియమించడానికి అంగీకరించారు. ఆ తర్వాత కొద్దిరోజులకే ఇందిరాగాంధీ హత్యకు గురయ్యారు. ఆ కారణంగా జరిగిన ఎన్నికల్లో కూడా తెలుగు ప్రజల ఆగ్రహం చల్లారలేదు.

దేశవ్యాప్తంగా సానుభూతి పవనాలు వీచి కాంగ్రెస్ పార్టీకి ఎన్నడూ లేనంత స్థాయిలో మెజారిటీ లభించి, రాజీవ్‌గాంధీ ప్రధానమంత్రి అయ్యారు. అయితే ఆ ఎన్నికల్లో తెలుగునాట మాత్రం ప్రజలు కాంగ్రెస్‌పై తమ కక్ష తీర్చుకున్నారు. అధికార దురహంకారంతో వ్యవహరిస్తూ అవినీతి, అక్రమాలకు పాల్పడిన ప్రభుత్వాలపై మన ప్రజలు బ్యాలెట్‌ను బుల్లెట్‌లా ప్రయోగించారే గానీ, పొరుగు దేశాల్లో వలె విధ్వంస చర్యలకు పాల్పడలేదు. ఇందుకు మన సమాజాన్ని చూసి మనం గర్వించాలి.

-ఎడిటర్

## 100 శాతం సుంకం తప్పదంటూ ట్రంప్ హెచ్చరికలు.. స్పందించిన చైనా

చైనాపై నాటో దేశాలు 100 శాతం వరకూ సుంకాలు విధించాలంటూ డొనాల్డ్ ట్రంప్ ఇటీవల పిలుపునివ్వడంపై చైనా స్పందించింది. ఈ ఆంక్షలు పరిస్థితిని మరింత జటిలం చేస్తాయని హెచ్చరించింది. చైనా ఎప్పటికీ యుద్ధాన్ని కోరుకోదని విదేశాంగ శాఖ మంత్రి పేర్కొన్నారు.రష్యా చమురు కొనుగోలు చేస్తున్న చైనాపై 50 నుంచి 100 శాతం సుంకాలు విధించాలంటూ నాటో దేశాలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కోరడం ప్రస్తుతం కలకలం రేపుతోంది. ఈ పరిణామంపై చైనా తాజాగా స్పందించింది. అదనపు ఆంక్షలు పరిస్థితిని మరింత జటిలం చేస్తాయని చైనా విదేశాంగ శాఖ మంత్రి వాంగ్ యీ హెచ్చరించారు. చైనా ఎప్పటికీ యుద్ధాలను కోరుకోదని అన్నారు. యుద్ధాలతో ఏ సమస్యా పరిష్కారం కాదని కూడా చెప్పారు. శనివారం స్లోవేనియా ఉపప్రధానితో సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన ఈ కామెంట్స్ చేశారు.'యుద్ధాల్లో పాల్గొనడం కానీ వాటి కోసం ప్రణాళికలను రెడీ చేయడం కానీ చైనా ఎన్నటికీ చేయదు. ఉద్రిక్తతలను చల్లార్చేందుకు, రాజీ కుదిర్చేందుకు, చర్చలను ప్రోత్సహిస్తుంది' అని వాంగ్ యీ స్పష్టం చేశారు. బహుళ ధ్రువ ప్రపంచం ఏర్పాటు దిశగా ప్రోత్సాహకాలు ఉండాలని అన్నారు.



## సుశీల కర్కి ప్రమాణస్వీకారం

నేపాల్‌లో కొద్దిరోజులుగా జన్ జీ నిరసనలు ఉవ్వెత్తున ఎగసిపడటం, పెద్దఎత్తున అల్లర్లు, దహనకాండం, హింస చోటుచేసుకోవడం, ప్రధాని పదవికి కేపీ శర్మ ఓలీ రాజీనామా చేసి వెళ్లపోవడం వంటి తీవ్ర పరిణామాలు చోటుచేసుకున్నాయి .నేపాల్ తాత్కాలిక ప్రధానిగా సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ సుశీల కర్కి శుక్రవారం రాత్రి ప్రమాణస్వీకారం చేశారు. అధ్యక్ష భవనం శీతల్ నివాస్‌లో అధ్యక్షుడు రాంచంద్ర పాడెల్ ఆమె చేత ప్రమాణస్వీకారం చేయించారు. దీంతో దేశ తొలి మహిళా ప్రధాని క్రెడిట్‌ను ఆమె దక్కించుకున్నారు. 73 ఏళ్ల సుశీల కర్కిని తాత్కాలిక సారథిగా 'జన్ జీ' ఉద్యమకారులు ఎంపిక చేశారు. నేపాల్ ఆర్మీ, అధ్యక్షుడు రామ్ చంద్ర పౌడెల్‌తో 'జన్ జీ' ప్రతినిధులు సుదీర్ఘ చర్చలు జరిపారు. పార్లమెంటును రద్దు చేసి కర్కిని తాత్కాలిక ప్రధానిగా నియమించాలంటూ 'జన్ జీ' ప్రతినిధులు డిమాండ్ చేయడంతో ఎట్టకేలకు ఈ ప్రతిపాదనకు అంతా అంగీకారం తెలిపారు. దీంతో నేపాల్ పార్లమెంటును రద్దు చేశారు. ఆ వెనువెంటనే సుశీల కర్కి తాత్కాలిక పభుత్వ అధిపతిగా ప్రమాణస్వీకారం చేశారు. ఆరు నెలల నుంచి ఏడాది లోపు పార్లమెంటుకు ఎన్నికలు నిర్వహించే అవకాశాలున్నాయి.

నేపాల్‌లో కొద్దిరోజుల ుగా జెన్‌జీ నిరసనలు ఉవ్వెత్తున ఎగసిపడటం, పెద్దఎత్తున అల్లర్లు, దహనకాండం, హింస చోటుచేసుకోవడం, ప్రధాని పదవికి కేపీ శర్మ ఓలీ రాజీనామా చేసి వెళ్లిపోవడం వంటి తీవ్ర పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో దేశ తొలి మహిళా చీఫ్ జస్టిస్, భారత్‌లోని బనారస్ హిందూ వర్సిటీ పాత విద్యార్థి అయిన సుశీల కర్కికి తాత్కాలిక ప్రధాని పదవి దక్కడం విశేషం.కర్కి 1952 జూన్ 7న బిరాట్‌నగర్‌లో జన్మించారు. 1971లో బిరాట్‌నగర్‌లోనే అడ్వకేట్‌గా లీగల్ కెరీర్ ప్రారంభించారు. క్రమంగా పలు పదోన్నతులు పొందుతూ 2009లో సుప్రీంకోర్టు జడ్జి అయ్యారు.


2016లో నేపాల్ తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా చరిత్ర సృష్టించారు. అవినీతికి వ్యతిరేకంగా రాజీలేని ధోరణి ప్రదర్శిస్తారనే గుర్తింపును పొందారు. వారణాసిలోని బనారస్ హిందూ యూనివర్శిటీలో పొలిటికల్ సైన్సెస్‌లో ఆమె మాస్టర్ డిగ్రీ పొందారు. నేపాల్‌లోని త్రిభువన్ యూనివర్శిటీలో న్యాయశాస్త్ర పట్టా (బ్యాచిలర్ డిగ్రీ) పొందారు. అవినీతి ఆరోపణలపై మంత్రి జయప్రకాష్ గుప్తాను దోషిగా నిర్ధారించి జైలుకు పంపిన చరిత్ర ఆమెది. తాజా ఉద్యమంలోనూ కర్కి పాల్గొన్నారు.




## భారత్‌పై మరో పిడుగు..?

ఇప్పటికే అమెరికా విధించిన 50 శాతం సుంకాలతో సతమతమవుతున్న భారత్‌పై మరో పిడుగు పడనుందా? ఉక్రెయిన్-రష్యా యుద్ధాన్ని ఆపేందుకు భారత్, చైనాలను లక్ష్యంగా చేసుకోవాలని జీ7 దేశాలు భావిస్తున్నాయా? అంటే అవుననే సమాధానమే వస్తోంది. ఇప్పటికే అమెరికా విధించిన 50 శాతం సుంకాలతో సతమతమవుతున్న భారత్‌పై మరో పిడుగు పడనుందా? ఉక్రెయిన్-రష్యా యుద్ధాన్ని ఆపేందుకు భారత్, చైనాలను లక్ష్యంగా చేసుకోవాలని జీ7 దేశాలు భావిస్తున్నాయా? అంటే అవుననే సమాధానమే వస్తోంది. భారత్, చైనాలపై పన్నులు విధించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకొస్తున్న ఒత్తిడికి జీ7 దేశాలు తలొగ్గినట్టు సమాచారం. భారత్, చైనాలపై సుంకాలను పెంచేందుకు జీ7 దేశాలు సూచన ప్రాయంగా అంగీకరించినట్టు వార్తలు వస్తున్నాయి కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, యునైటెడ్ కింగ్‌డమ్, అమెరికా జీ7 దేశాల భాగస్వాములు. ఈ దేశాల ఆర్థిక మంత్రులు శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుకున్నారు. ఈ సమావేశంలో వారి మధ్య సుంకాల విధింపునకు సంబంధించిన చర్చ వచ్చింది . ఉక్రెయిన్ యుద్ధం ముగింపునకు నిజంగా కట్టుబడి ఉంటే రష్యా నుంచి ముడి చమురు కొంటూ పరోక్షంగా సహాయం చేస్తున్న భారత్, చైనాలపై సుంకాలు విధించాలని అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ పిలుపునిచ్చారు. ఇప్పటికే భారత దిగుమతులపై అమెరికా భారీ సుంకాలు విధిస్తున్నట్టు తెలిపారు.అమెరికా ఒత్తిడి మేరకు భారత్, చైనాలపై సుంకాలు విధించేందుకు ఆయా దేశాలు అంగీకరించినట్టు సమాచారం. ఉక్రెయిన్ యుద్ధం ముగింపునకు తామంతా కట్టుబడి ఉన్నామని జీ7 దేశాల సభ్యులు తీర్మానం చేశారు. భారత్‌పై సుంకాల పెంపునకు సంబంధించి ఇప్పటివరకు జీ7 దేశాల నుంచి అధికారిక సమాచారం లేదు. ఒకవేళ ఆయా దేశాలు కూడా సుంకాల పెంపునకు సిద్ధపడితే భారత్‌కు మరింత క్లిష్టపరిస్థితులు తప్పవు.

## భారత్‌తో మా బంధాన్ని తెంచేందుకు చేసే ప్రయత్నాలు విఫలమవుతాయి: రష్యా విదేశాంగ శాఖ



భారత్‌తో తమ బంధాన్ని తెంచేందుకు చేసే ప్రయత్నాలన్నీ విఫలమవుతాయని రష్యా విదేశాంగ శాఖ తాజాగా పేర్కొంది. ఎన్నో ఒత్తిడుల మధ్య ఈ స్నేహానికి కట్టుబడి ఉన్న భారత్‌పై ప్రశంసల వర్షం కురిపించింది.భారత్‌తో తమ బంధం కాలపరీక్షకు నిలిచినదని రష్యా విదేశాంగ శాఖ తాజాగా పేర్కొంది. ఈ బంధాన్ని తెంచేందుకు చేసే ప్రయత్నాలన్నీ అంతిమంగా విఫలమవుతాయని హెచ్చరించింది. రష్యా చమురు కొనుగోలు చేస్తున్నందుకు భారత్ సహా ఇతర రష్యా మిత్ర దేశాలపై యూరప్, నాటో దేశాలు సుంకాలు విధించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒత్తిడి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రష్యా విదేశాంగ శాఖ ఈ కామెంట్స్ చేసింది. భారత్, రష్యాల బంధం స్థిరమైన రీతిలో పురోగమిస్తోందని వ్యాఖ్యానించింది .%అమెరికా, నాటో దేశాల నుంచి వస్తున్న ఒత్తిడికి ఎదురొడ్డి నిలుస్తున్న భారత్‌పై రష్యా ప్రశంసల వర్షం కురిపించింది. బెదిరింపులకు లొంగకుండా ఇచ్చిన మాటకు కట్టుబడి భారత్ ఉందంటూ పొగడ్తల్లో ముంచెత్తింది. రష్యాతో దీర్ఘకాలిక బంధం, అంతర్జాతీయ వ్యవహారాల్లో వ్యూహాత్మక స్వేచ్ఛకు అనుగుణంగా భారత్ చర్యలు ఉన్నాయని రష్యా విదేశాంగ శాఖ అధికారులు పేర్కొన్నారు. జాతీయ ప్రయోజనాలు, సార్వభౌమత్వానికి భారత్-రష్యా భాగస్వామ్యం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు .ఇరు దేశాల మధ్య రవాణా సౌకర్యాలు పెంచేందుకు, జాతీయ కరెన్సీల్లో చెల్లింపులకు, కొత్త పేమెంట్ విధానాల అభివృద్ధికి రెండు దేశాలు కలిసి పనిచేస్తున్నాయని రష్యా విదేశాంగ శాఖ అధికారులు పేర్కొన్నారు. పౌర, మిలిటరీ రంగాలకు చెందిన అనేక ప్రాజెక్టులను భారత్ రష్యా ఇప్పటికే కలిసి నిర్వహిస్తున్నాయి. అంతరిక్ష రంగం, అణుశక్తిలో కూడా కలిసికట్టుగా పనిచేస్తు న్నాయి.భారతపై అమెరికా 50 శాతం సుంకం విధించిన విషయం తెలిసిందే. రష్యా చమురు కొనుగోలు చేస్తున్న ఇతర దేశాలపై సుంకాలు మరింత పెంచాలని కూడా ట్రం ప్.. జీ7, నాటో దేశాలపై ఒత్తిడి తెస్తున్నారు. చైనాపై 100 శాతం సుంకాలు విధించాలని కూడా డిమాండ్ చేశారు. ఇది లా ఉంటే భారత్-అమెరికా మధ్య వాణిజ్య డీల్ తెర వెనుక ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.

## కార్పొరేట్ సంస్థలు విదేశీ వర్కర్లను అమెరికాకు తీసుకురావచ్చు: ట్రంప్



దక్షిణ కొరియా హెచ్చరికలతో ట్రంప్ వెనక్కు తగ్గారు. అమెరికాలో విదేశీ వర్కర్లకు జాబ్స్ ఇవ్వొచ్చంటూ సోషల్ మీడియాలో ప్రకటించారు. విదేశీ వర్కర్ల నుంచి అమెరికన్లు నేర్చుకునేది ఎంతో ఉందని కూడా అన్నారు. అమెరికాలో ఉద్యోగాలు అమెరికన్లకే ఇవ్వాలంటూ చెబుతున్న అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా వెనక్కు తగ్గారు. విదేశీ ఉద్యోగులను కూడా నియమించుకోవచ్చని సోషల్ మీడియాలో కామెంట్ చేశారు. ఇది అమెరికన్లకు ఉపకరిస్తుందని కూడా అన్నారు. అమెరికాలో పెట్టుబడులపై దక్షిణ కొరియా వార్నింగ్‌తో వెనక్కు తగ్గిన ట్రంప్ చేతుల కాలక ముందే రూటు మార్చి దిద్దుబాటు చర్యలకు దిగారు.వలసలపై ఉక్కుపాదం మోపుతున్న ట్రంప్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా అక్రమ వలసదారులను గుర్తించేందుకు రెయిడ్స్ నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా జార్జియా రాష్ట్రంలోని హ్యుందాయ్ ప్లాంట్‌లో సుమారు 475 మంది అక్రమ వలసదారులు హ్యామ్‌ల్యాండ్ సెక్యూరిటీ విభాగం అధికారులకు చిక్కారు. ప్లాంట్‌లో దక్షిణ కొరియాకు చెందిన వారు అక్రమంగా పని చేస్తున్నారన్న సమాచారంతో వెళ్లిన అధికారులు అనేక మంది దక్షిణ కొరియన్లను అదుపులోకి తీసుకున్నారు. దీంతో, ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు చెలరేగాయి.ఈ ఉదంతంపై దక్షిణ కొరియా అధ్యక్షుడు నేరుగా స్పందించారు. 'ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా మా వ్యాపార సంస్థలు యూఎస్‌లో పెట్టుబడులు పెట్టడానికి వెనకాడుతున్నాయి' అంటూ తేల్చి చెప్పారు. సాంకేతికంగా, ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్న దక్షిణ కొరియా ఇలా తీవ్ర స్థాయిలో అసంతృప్తి వ్యక్తం చేయడంతో ట్రంప్ వెంటనే వెనక్కు తగ్గారు. విదేశీ సంస్థలు ఇతర దేశాల వర్కర్లను అమెరికాకు తెచ్చుకోవచ్చని అన్నారు.'విదేశీ కంపెనీలు భారీ పెట్టుబడులతో అమెరికాలో పెద్ద ప్లాంట్లు, యంత్రాలు ఏర్పాటు చేస్తున్నప్పుడు ఇతరత్రా కొన్ని అమెరికా బాటపడతాయి. విదేశీ కంపెనీలు ఇలా ఫారిన్ వర్కర్లను కూడా అమెరికాకు తెచ్చుకోవచ్చు. లేకపోతే.. అమెరికాలోని భారీ స్థాయిలో పెట్టుబడులు రావు.

# విద్యార్థుల ప్రగతిలో తల్లిదండ్రుల పాత్ర చాలా గొప్పది

-వసతి గృహ సంక్షేమ అధికారి లావణ్య

-ఎస్సీ గర్ల్స్ హాస్టల్ లో విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం



**దుండిగల్,ప్రజాజ్వాల:**
మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్ ఆదేశాల మేరకు దుండిగల్ మున్సిపాలిటీ పరిది దుండిగల్ ఎస్సీ గర్ల్స్ హాస్టల్ లో విద్యార్థుల తల్లిదండ్రులకు సమావేశం వసతి గృహ సంక్షేమ అధికారి లావణ్య ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. అనంతరం లావణ్య మాట్లాడుతూ..విద్యార్థుల ప్రగతిలో తల్లి దండ్రుల పాత్ర చాలా గొప్పదని విద్యార్థులు చదువు పట్ల విలువల పట్ల ప్రత్యేక శ్రద్ధ కలిగి నడుచుకొనుటలో విద్యార్థులను తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు వసతిలో సంక్షేమ అధికారులు సమన్వయంతో పనిచేసి విద్యార్థుల అభివృద్ధిలో బాగాస్వాములు కావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ వసతి గృహ హాస్టల్లో విద్యార్థులకు అన్ని రకాల వసతులు ప్రభుత్వ సహకారంతో కల్పిస్తున్నామని వాటిని వినియోగించుకొని శ్రద్ధగా చదివి ప్రయోజకులు అవ్వాలని ఈ హాస్టల్ లో జరిగిన విద్యార్థులు గొప్ప గొప్ప ఉద్యోగాలు చేస్తూ స్థిరపడ్డారని తెలియజేశారు.ఈ సమావేశానికి హాజరైనటువంటి తల్లిదండ్రులు తమ పిల్లలకు ప్రభుత్వం కల్పిస్తున్నా హాస్టల్ వసతి మరియు సౌకర్యాలు బట్టి ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. మాకు ఉచితంగా.వసతి గృహం సౌకర్యాలు అన్ని కల్పిస్తున్నారు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ పేరెంట్స్ కమిటీ మెంబర్స్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ తులసి కృష్ణ, విద్యార్థులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించని ప్రజావాణి ఎందుకు ?

-గుబ్బల లక్ష్మినారాయణ, -కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం

-ఎస్సార్ నాయక్ నగర్ లో సమస్యలపై నాయకుల నిరసన


**కుత్బుల్లాపూర్,ప్రజాజ్వాల:**
సుభాష్ నగర్ డివిజన్ ఎస్సార్ నాయక్ నగర్ సమస్యలు పరిష్కారం చేయాలి అని స్థానిక నాయకులు గుబ్బల లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో నిరసన తెలిపారు. ప్రజావాణిలో భాగంగా గతంలో ఇచ్చిన ఫిర్యాదులు పరిష్కరించకపోవడంపై ఎస్సార్ నాయక్ నగర్ వాసులు ఆగ్రహం వ్యక్తంచేశారు.కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయంలో ప్రజావాణిలో భాగంగా మాజీ ప్రెసిడెంట్ ఆలూరు వెంకట శేషాచారి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయానికి తరలి వెళ్లి సమస్యలు పరిష్కరించలేదని ధర్నా నిర్వహించారు. కాలనీలో పారిశుద్ధ్య సమస్య అధికంగా ఉండటంతో గతంలో పలుసార్లు ఫిర్యాదు చేసినా నిమ్మకు నీరెత్తన్నట్టు వ్యవహరిస్తున్నారని అలాగే గడ్డి దెబ్బలు మట్టి కుప్పలు రకరకాల సమస్యలు కాలనీలో ఉండడంతో వర్షాకాలం దారుణంగా సీజనల్ వ్యాధులు ప్రబలి ఆసుపత్రుల పాలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ , పివి భాస్కర్ రెడ్డి , కండక్టర్ వెంకటేశ్వరరావు , కూరపాటి ప్రభాకర్ , సదానంద చారి , కిషోర్ , సైదా, సింహాచలం ప్రవీణ్ , సోమేశ్వరరావు , నూకరాజు చారి , కనక రత్నం తదితరులు పాల్గొని నిరసన తెలిపారు.అనంతరం కమిషనర్ నరసింహ రెండు రోజుల్లో సమస్య పరిష్కరిస్తానని ప్రజావాణికి వచ్చి ఈ నిరసన తెలుపుతున్న సమయంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి మద్దతు ప్రకటించారు. ఎట్టి పరిస్థితుల్లో సమస్య పరిష్కరించాలని కమిషనర్ కు సురేష్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# బాచుపల్లి ఆకృతి కంస్ట్రక్షన్ పై చర్యలు తీసుకోవాలి

-ఆకుల సతీష్






**బాచుపల్లి, ప్రజాజ్వాల:**
బాచుపల్లి సర్వేనెంబర్ 454నందు ప్రభుత్వ భూములు 400 గజాలు ఆక్రమించుకొని అప్రోచ్ రోడ్డుగా చూపించుకోవడమే కాకుండా ప్రభుత్వ భూమి బోర్డు తీసివేసి సిమెంట్ రోడ్డు వేసుకోవడంపై తక్షణమే ఆకృతి కంస్ట్రక్షన్ పై క్రిమినల్ కేసు నమోదు చేసి రోడ్డును తొలగించి ప్రభుత్వ భూమి బోర్డు పెట్టాలని సోమవారం ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డికి ఆకుల సతీష్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. స్పందించిన అడిషనల్ కలెక్టర్ ఎం ఆర్ ఓ కి ఫోన్ చేసి చర్యలు తీసుకొని బోర్డు పెట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ.. సర్వే నెంబర్ 454, బాచుపల్లి నందు ప్రభుత్వ భూమి పెద్దచెరువు కట్టని అనుకొని ఉన్నదని, ఈ ప్రభుత్వ భూమి నందు కొంత స్థలం ఆక్రమించుకొని అప్రోచ్ రోడ్డుగా చూపించుకొని, ఆకృతి కంస్ట్రక్షన్ అక్రమ హెచ్ఎండిఏ అనుమతులపై పలుమార్లు ఫిర్యాదు చేసినా మున్సిపల్ కమిషనర్ హెచ్ఎండిఏ అధికారులు తప్పుడు రిపోర్ట్ ఇచ్చి ఆకృతికి ఎన్ఓసి వచ్చే విధంగా సహాయ సహకారాలు అందించారని ఆరోపించారు. కాబట్టి తక్షణమే ప్రభుత్వ భూముల మట్టిని తొలగించి ఫెన్సింగ్ వేసి, ప్రభుత్వ భూమిని బోర్డు ఏర్పాటు చేసి కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, శ్రీనివాస్ , ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రసవత్తరంగా రాజీవ్ గృహకల్పా సంక్షేమ సంఘం ఎన్నికలు

-అధ్యక్షులుగా డి అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా యం భూపతి రెడ్డి ఘన విజయం

-ఎన్నడూ లేనివిధంగా పోలింగ్ నమోదు

-రసవత్తరంగా సాగిన ఎన్నికల ఓటింగ్, కౌంటింగ్.




**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట డివిజన్, రాజీవ్ గృహకల్పా సంక్షేమ సంఘం ఎన్నికల్లో భాగంగా స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో పోలీసుల బందోబస్తు నడుమ ఆదివారం పోలింగ్ సజావుగా జరిగింది. ఈ ఎన్నికల్లో చతుర్ముఖ పోటీ నెలకొంది. మొత్తం 1295 ఓటర్లకు గాను పోలింగ్ ముగిసే సమయానికి 1070 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అందులో భాగంగా నాలుగు క్యాడర్ల అభ్యర్థులు పోటీలో నిలువగా, ధర్మారపు అంజయ్య అధ్యక్షులుగా 373 ఓట్లు సాధించిగా, గార్లపాటి ప్రభాకర్ 300 ఓట్లుసాధించారు. ప్రత్యర్థి ప్రభాకర్ పై 73 ఓట్ల ఆధిక్యంతో అంజయ్య అధ్యక్షులుగా విజయం సాధించారు. ఇక ప్రధాన కార్యదర్శి అభ్యర్థి ముచ్చెంతల భూపతిరెడ్డి 385 ఓట్లు సాధించగా, లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి అభ్యర్థి 349 ఓట్లు సాధించారు. ప్రత్యర్థి లక్ష్మణ్ పై 36 ఓట్ల మెజారిటీతో భూపతి రెడ్డి ప్రధాన కార్యదర్శిగా విజయం సాధించారు.

**క్యాడర్ వారీగా సాధించిన ఓట్లు...**

1). ధర్మారపు అంజయ్య:- అధ్యక్ష్య అభ్యర్థి (బుల్లెట్ బండి గుర్తు) 373, ముచ్చెంతల భూపతిరెడ్డి:- ప్రధాన కార్యదర్శి అభ్యర్థి(లేడి గుర్తు) 385,

(2). గార్లపాటి ప్రభాకర్:- అధ్యక్ష్య అభ్యర్థి (బొంగరం గుర్తు)300, గుదే.వెంకటేష్:- ప్రధాన కార్యదర్శి అభ్యర్థి(టేబుల్ ఫ్యాన్ గుర్తు) 191,

(3). తల్లోజు శ్రీనివాస్ ఆచారి:- అధ్యక్ష్య అభ్యర్థి (ధనస్సు గుర్తు) 196, లక్ష్మణ్:- ప్రధాన కార్యదర్శి అభ్యర్థి(టీవీ గుర్తు) 349,

(4).యువరాజ్:- అధ్యక్ష అభ్యర్థి (ఉంగరం గుర్తు)130, అరుణ్ కుమార్:- ప్రధాన కార్యదర్శి అభ్యర్థి(క్యారం బోర్డ్ గుర్తు) 76.ఓట్లు సాధించారు. రద్దయిన అధ్యక్ష్య బ్యాలెట్ ఓట్లు, 70, ప్రధాన కార్యదర్శి ఓట్లు 68, మిస్సయిన ఓట్లు 02, ఈ సందర్భంగా విజయం సాధించిన అంజయ్య, భూపతి రెడ్డిలు మాట్లాడుతూ.. పోటీలో ఎంతమంది పాల్గొన్న చివరికి గెలిచేది మాత్రం ఒక్కరేనని గుర్తు చేశారు.రాజీవ్ గృహకల్ప ప్రజలు తమను ఆశీర్వదించి తమపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాలనీ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్ట పడి పనిచేస్తామన్నారు. కాలనిలో నెలకొన్న సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన హామీల్లో ప్రధానంగా కాలనిలో నెలకొన్న నీటి సమస్యను సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామన్నారు. డ్రైనేజీ, కరెంట్, వీది దీపాలు, అంతర్గత రోడ్లు, ఆర్టీసీ బస్సు సౌకర్యం, సంక్షేమ సంఘ భవనం, మహిళా సంఘ భవనం ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. కాలనీ పెద్దలు, నాయకుల సహాయ-సహకారాలతో కాలనీ ప్రజల సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు. తమ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# మత్స్య సహకార సొసైటీ ఏర్పాటు చేయాలి

-లేదంటే నిరవధికంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతాం

-జిల్లా కలెక్టర్ కు ముదిరాజ్ సంఘం నేతల వినతిపత్రం




**నిర్మల్,ప్రజాజ్వాల:**
హైకోర్టు ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా పీచర గ్రామంలో వెంటనే మత్స్య సహకార సంఘాన్ని ఏర్పాటు చేయకుంటే నిరవధికంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలేంద్ర శివయ్య ముదిరాజ్ అఖిలభారత కోలి సమాజ్ జాతీయ కార్యవర్గ సభ్యులు డాక్టర్ బొజ్జ నారాయణ ముదిరాజ్ నిర్మల్ జిల్లా ముదిరాజ్ సంఘం యువజన విభాగం అధ్యక్షులు పాతర్ల హరీష్ ముదిరాజ్ తదితరులు హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం నిర్మల్ జిల్లా కలెక్టర్ కు పిచర లో సొసైటీ ఏర్పాటుపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ముదిరాజ్ సంఘం నాయకులు శివయ్య తదితరులు మాట్లాడుతూ ఆగస్టు మాసంలో సొసైటీ ఏర్పాటు చేయమని హైకోర్టు ఆదేశాలు ఇస్తే దానిపై ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయంగా ఉందని విమర్శించారు. గ్రామంలో ఐదు చెరువులు ఉండగా రెండు గంగపుత్ర కుటుంబాలు 83 ముదిరాజ్ మత్స్యకారుల కుటుంబాలు ఉన్నాయని సొసైటీ ఏర్పాటుకు ఎలాంటి ఆటంకం లేకపోయినా అధికారులు మాత్రం విడిసి సభ్యుల ఒత్తిడికి భయపడి సొసైటీ ఏర్పాటు చేయకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు .హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా సొసైటీ ఏర్పాటు చేయకుంటే నిరవధిక ఆందోళన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించి ఇతర ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు స్పష్టం చేశారు. రాష్ట్రంలో గంగపుత్రులకు ముదిరాజులకు సొసైటీలు ఏర్పాటు చేయమని ఇటీవలనే నిపుణుల కమిటీ సూచించిన నేపథ్యంలో జిల్లా అధికారులు సైతం వాటిని పరిగణలోకి తీసుకొని పిచర లో సొసైటీ ఏర్పాటుకు సత్వరమే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు .గత వారం రోజులుగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ అధికారులకు చీమకుట్టినట్టు లేకపోవడం విచారకరంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో అదిలాబాద్ జిల్లా ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు మందుల రమేష్ ముదిరాజ్ నిర్మల్ జిల్లా ముదిరాజ్ సంఘం నాయకులు రాచపూర్ మాజీ ఎంపీటీసీ బన్నెబోయిన పోశెట్టి పీచర గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు గుర్రం బొ గ్రన్న బొమ్మరేని శ్రీకాంత్ గుర్రం నరేష్, గుర్రం ముత్యం, బొమ్మరేని సాయన్న, పాతర్ల గంగన్న, బొమ్మరేని శేఖర్, గుర్రం పెద్ద ముత్తన్న ఉడుత సుభాష్, ఉడుత మహేందర్, బొజ్జ అశోక్, బొజ్జ కమలాదర్ , పాతర్ల రాకేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పలుకుబడి ఉంటే పర్మిషన్లతో పనిలేదా..?

-ప్రజాప్రతినిధుల అండదండలతో అడ్డగోలుగా అక్రమ నిర్మాణం

-ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లినా..., -అధికారులకు ముడుపులు ముట్టజేస్తే సరిపోతుందా..?

-గండి మైసమ్మ లాల్ బహదూర్ నగర్ లో బరితెగిస్తున్న భవన నిర్మాణదారుడు

-చర్యలు తీసుకునేందుకు జంకుతున్న టౌన్ ప్లానింగ్



**దుండిగల్, ప్రజాజ్వాల:**
మాకెందుకు అనుమతులు, మున్సిపల్ నిబంధనలు మాకున్నాయి మహామహుల సంబంధాలు అన్నట్లుగా అక్రమ భవన నిర్మాణ దారులు బరితెగించి బహుళ అంతస్తులు నిర్మిస్తున్న పరిస్థితి దుండిగల్ మున్సిపల్ పరిధిలో నెలకొంది. చట్టం పేదలకు కత్తి పెద్దలకు కవచంగా మారిందనే విధంగా ఫిర్యాదులను పట్టించుకొని మున్సిపల్ అధికారుల తీరు అద్దం పడుతుంది. అక్రమమా? అనుమతులా? లేక అధికారుల ఆశీస్సులా? అనే సందేహాలకు అధికారుల మౌనం అంతుపట్టడం లేదు. అనుమతి పేరుతో అక్రమం అవినీతి దోపిడీకి ప్రత్యక్ష నిదర్శనంగా దుండిగల్ మున్సిపల్ పరిధిలో వెలసిన ఈ జీ౦5 భవనం చర్చనీయాంశంగా మారింది.

**పలుకుబడి గల ప్రజాప్రతినిధుల అండతో అక్రమ నిర్మాణం**

అనుమతులు లేని భవనాలు ఆకాశమే హద్దుగా వెలుస్తున్నా అధికారులు నోరుమెదపక పోవడంతో దుండిగల్ మున్సిపల్ పరిధిలో వెలసిన జీ౦5 భవనం అక్రమ నిర్మాణాల అడ్డాగా మారి స్థానిక ప్రజల్లో ఆగ్రహం రగులుతోంది. పేదవారు ఇల్లు కట్టుకుంటే ఒక ఇంటి అనుమతి కోసం నెలలకొద్దీ ప్రదక్షిణలు చేయాలి. మరి ధనికులకు క్షణాల్లో క్లియరెన్స్ ఎలా? అని స్థానికులు మండిపడుతున్నారు. దుండిగల్ మున్సిపల్ పరిధి గండిమైసమ్మ, లాల్ బహదూర్ నగర్ లోని ఓ బిల్డర్ దర్జాగా అక్రమ భవంతుల నిర్మాణం చేపడుతున్నాడు. స్థానిక అధికార పార్టీ నాయకుల అండదండలు చూసుకుని తాను నిర్మించేదే సక్రమం అని, చేసేదే చట్టం అనే రీతిలో మాకు అడ్డొచేది ఎవడు అనేలా ఇష్టానుసారంగా నడుచుకోవడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ప్రభుత్వ నిబంధనలకు లోబడి జవాబుదారితనంగా ఉండాల్సిన నేత ఎలాంటి అనుమతులు పొందకుండా జి ౦2 అనుమతితో జి ౦ 5 చేపడుతూ చట్టాల్ని తుంగలోతొక్కి వ్యవహరిస్తున్నాడని ఆరోపణలు ఉన్నాయి. అసలు అనుమతులు తీసుకోకుండా అక్రమ నిర్మాణాలను చేపట్టడం పలు విమర్శలకు తావిస్తుంది.



**ఆరా తీసే అధికారులకు బెదిరింపులు**

అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు వస్తున్నాయి అంటూ మున్సిపల్ అధికారులు సదరు నిర్మాణదారుడు దగ్గరికి వెళ్లి అడగ్గా టౌన్ ప్లానింగ్ సిబ్బందిపై హెచ్చరికలు జారీ చేస్తున్నట్లు సమాచారం. దీంతో స్థానికంగా ఎవరు ఫిర్యాదులు చేసినా ఆ బిల్డర్ చేపట్టిన అక్రమ భవన నిర్మాణం పై చర్యలు తీసుకోవడానికి ముందుకు రావడం లేదనే అనుమానాలున్నాయి. అక్రమ నిర్మాణం అని తెలిసినా కూడా అధికారులు మౌనంగా వ్యవహరించడం పట్ల పలు విమర్శలు వెలువడుతున్నాయి.ఇప్పటికైనా చట్టపరంగా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు.

# మహిళలకు చీరల పంపిణీ టోకెన్లు ఆవిష్కరించిన కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్,ప్రజాజ్వాల:**
బతుకమ్మ పండుగ సందర్భంగా శుక్రవారం నిజాంపేట, రాజీవ్ గృహకల్పలో నల్లమల్లిస్ ఆదర్శ మహిళ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్ పర్సన్ నల్లమల్లి సామ్రాజ్యలక్ష్మి (రాధ) నిర్వహిస్తున్న 1000 మంది మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం అభినందనీయమని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. సోమవారం టోకెన్ల పంపిణి కార్డ్స్ ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి వారి చేతుల మీదుగా టోకెన్ల పంపిణి కార్డ్స్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, స్రవంతి, పి శశికళ, శశికళ, రాధిక, అనంతలక్ష్మి పాల్గొన్నారు.



# జర్నలిస్టు సాంబపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

## -డీజీపీని కలిసిన టియుడబ్ల్యూజే నేతలు

**హైదరాబాద్,ప్రజాజ్వాల:**
ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తూ, ప్రజలకు వాస్తవాలను తెలియజేస్తున్న జర్నలిస్టులపై కక్ష పూరితంగా కేసులు పెట్టడం దుర్మార్గం అని టియుడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీ సాగర్ అన్నారు. రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 19(1) ఏ మీడియా స్వేచ్ఛ హక్కును హరించే దిశగా ఇటు ప్రభుత్వం అటు పోలీసులు ఇలాంటి అక్రమ కేసులు బనాయించి జర్నలిస్టులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఖమ్మం జిల్లాలో యూరియా కోసం పడుతున్న ఇబ్బందులను రిపోర్టు చేస్తున్న ఖమ్మం జిల్లా టి న్యూస్ బ్యూరో చీఫ్ సాంబశివ రావు పై పోలీసులు అక్రమ కేసులు నమోదు చేయడాన్ని టీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి మారుతిసాగర్, తెంజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.రమణ కుమార్ లు తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టు సాంబశివ రావు పై అక్రమ కేసుకు నిరసనగా సోమవారం హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనంతరం రాష్ట్ర డీజీపీ జితేందర్ ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టి.న్యూస్ ఖమ్మం జిల్లా బ్యూరో చీఫ్ ఈ సాంబశివరావు పై పెట్టిన కేసులను ఎత్తివేయాలని కోరారు. ఆయనపై నాన్ బెయిలబుల్ సెక్షన్ నమోదు చేశారని డీజీపీకి తెలిపారు. తాను కేసు వివరాలు తెలుసుకొని, సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని డీజీపీ తనను కలిసిన జర్నలిస్టు సంఘం నాయకులకు హామీ ఇచ్చారు. ట్యాంక్ బండ్ వద్ద నిరసన తెలిపి, డీజీపీని కలిసిన వారిలో యూనియన్ రాష్ట్ర కోశాధికారి పి యోగానంద్, యార నవీన్



కుమార్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు రాకేశ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమేశ్వర్, కోశాధికారి బాబురావు, రాష్ట్ర నాయకులు సూరజ్ భరద్వాజ్, శివారెడ్డి, శ్రీధర్ ప్రసాద్, భాస్కర్, చిన్న పత్రికల సంఘం అధ్యక్షుడు బిజిగిరి శ్రీనివాస్,అగస్టిన్ పాల్గొన్నారు.

**మంత్రి పొంగులేటిని కలిసి వినతి**

జర్నలిస్టు సాంబశివరావు పై నమోదు చేసిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలని సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని టి యు డబ్ల్యూ జే నాయకులు సచివాలయంలో కలిసి కోరారు. దీనిపై స్పందించిన మంత్రి ఒకటి రెండు రోజుల్లో దీనిపై పూర్తి వివరాలు తెలుసుకొని జర్నలిస్టుకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.

# దుండిగల్ జెడ్పిహెచ్ఎస్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక






**దుండిగల్, ప్రజాజ్వాల:**
25సంవత్సరాల తరువాత కలుసుకున్న విద్యార్థి మిత్రులు చదువులమ్మ ఒడిలో ఆనాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుని పులకించిపోయారు. సోమవారం దుండిగల్ గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక కార్యక్రమానికి విజయవంతంగా నిర్వహించారు. ఎక్కడ ఉన్నారో ఎవరు ఎవరో ఎం చేస్తున్నారో అని నెల రోజులుగా 10మంది స్నేహితులు కొందరు అధ్యాపకుల వేటలో మరి కొందరు విద్యార్థిని విద్యార్థుల వేటలో నిమగ్నం అయ్యారు. నెల రోజులు అందరిని కలిసి అందరిని ఒక్క తాటిపై తెచ్చి అంగరంగ వైభవంగా కలుసుకున్నారు. పాఠాలు నేర్పిన గురువులను పూలు పరిచిన బాటలో నడిపించి పాదాలపై పూల వర్షం కుర్పించడమే కాకుండా తమ జీవితాలను తీర్చిదిద్దినందుకు పాదాలు కడిగి నీళ్లు చలుకున్నారు. 25సంవత్సరాల తరువాత కూడా మర్చిపోకుండా ఘన స్వాగతం పలకడమే కాకుండా గురువులను ఇంతలా ఆరాధించడంతో ఆనంద భాష్పలు కారుస్తూ హెచ్ఎం వెంకట్ రెడ్డి పులకరించి పోయారు. ఆరోగ్యం సహకరించక పోయిన తెలుగు పండిట్ సత్య నారాయణ శర్మ కంటికి ఆపరేషన్ చేయించుకుని మురళి మోహన్ రెడ్డి మ్యాథ్స్ టీచర్ విచ్చేయడంతో ఆనందం వ్యక్తం చేశారు. ఇంతటి ఘన సన్మానం అందుకోవడం చాలా సంతోషంగా ఉందని పూర్వ విద్యార్థును కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని మరో హెచ్ఎం కృష్ణ మూర్తి సోషల్ టీచర్ జనార్దన్ రెడ్డి హిందీ టీచర్ లక్ష్మి ఇంగ్లీష్ టీచర్ పరిమళ మ్యాథ్స్ టీచర్ భారత లక్ష్మి కొనియాడారు. నెల రోజులు కష్టపడిన పూర్వ విద్యార్థులు శంకర్ నాయక్ నాగరాజు గణేష్ వేణు శ్రీ రాములు వెంకటేష్ యాదగిరి వినయ్ ఇలా అందరిని పేరు పేరున అభినందనలు తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**
సిఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం పేదలకు కొండంత అండగా మారిందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన జూల అండాలు, యార్లగడ్డ స్వరూప రాణి, అలియాబాద్ ప్రమీలలు గతంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా వారికి తన నివాసం వద్ద రూ.2లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేద ప్రజలు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాప్రభుత్వం ప్రజాపాలన ద్వారా బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందని కొనియాడారు. ప్రజాపాలనలో పేద, మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖ



మంత్రి దామోదర్ రాజానర్సింహాలు కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యానికి అయిన ఖర్చులు సిఎంఆర్ఎఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ పరీక్షల నిర్వహణపై కలెక్టర్ రాహుల్ రాజ్ సమీక్ష


**కొల్చారం, ప్రజాజ్వాల:**
మెదక్ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాల యంలో ప్రజావాణి అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ ఆధ్వర్యంలో ఓపెన్ టెన్త్ ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహణపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ జిల్లా కేంద్రంలో బాలికల హై స్కూల్ ఆవ రణలో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపా రు. ఈనెల 22 నుండి 28 వరకు ఈ పరీక్షలు 06 రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు టెన్త్ ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించినట్లయితే భవిష్యత్తులో ఉన్నత చదువులకు తోడ్పాటున అందిస్తాయని ప్రతి ఒక్కరూ పరీక్షలకు హాజరై ఉత్తీర్ణత సాధించి భవిష్యత్తులో ఉన్నత చదువులతో ముందుకు వెళ్ళవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి చొరవతోనే పవర్ బూస్టర్

### ఎమ్మెల్యేకు పార్టీ శ్రేణుల కృతజ్ఞతలు



**కౌడిపల్లి, ప్రజాజ్వాల:**
నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవతోనే 50ఎంవిఎ పవర్ ట్రాన్స్ఫార్మర్ తిరిగి కౌడిపల్లి సబ్ స్టేషన్ కు చేరుకుందని దీంతో మూడు మండలాల రైతులకు మేలు జరుగుతుందని పవర్ ట్రాన్స్ఫార్మర్ తిరిగి రప్పించినందుకు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కి కౌడిపల్లి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు కౌడిపల్లి మండల కేంద్రంలో సోమవారం మాట్లాడుతూ.. మండల కేంద్రంలో 50 ఎంవీఏ పవర్ ట్రాన్స్ఫార్మర్( బూస్టర్)ను సదాశివపేటకు తరలించగా సునీత లక్ష్మారెడ్డి కౌడిపల్లిలో ధర్నా చేపట్టడంతో తిరిగి కౌడిపల్లి సబ్ స్టేషన్ లో బిగించడం జరుగుతున్నది దీనికి సహకరించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కి కౌడిపల్లి మండల పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సి డి సి మాజీ చైర్మన్ చిలుముల దుర్గా రెడ్డి , బీ ఆర్ఎస్ పార్టీ కౌడిపల్లి అధ్యక్షుడు బీస పురుషోత్తం ,ఉపాధ్యక్షుడు సంగప్ప, యూత్ అధ్యక్షులు మంగలపర్తి సందీప్ కుమార్ ,ఉపాధ్యక్షులు ఒబాలాషి మల్లికార్జున్ గౌడ్ , యావ నాయకులు పోల నవీన్ కుమార్, బి, నవీన్ కుమార్, పార్టీ వెల్మకన్నా, దేవులపల్లి అధ్యక్షులు రవి సాగర్ యాదుల్, , మాజీ ఎంపిటిసి గొర్రె రవి తదితరులు పాల్గొన్నారు.

## చిన్న ఘనాపూర్ ఐఎంఎల్ డిపోలో...

### -సెక్యూరిటీ గార్డు పోస్టుల సమస్య....



**కొల్చారం, ప్రజాజ్వాల:**
మెదక్ జిల్లాకొల్చారం మండలం చిన్న గణపురం ఐ ఎం ఎల్ డిపోలో .. గతంలో సెక్యూరిటీ గార్డ్ గా పనిచేసిన... కొంతమంది.. రిటర్మెంట్ అయ్యారు... వారి స్థానంలో కొత్తవారిని నియమించారని తెలుసుకున్న చిన్న ఘనాపూర్ గ్రామ నిరుద్యోగ యువకులు గతంలో ఉపాధి లేక ఐ ఏం ఎల్ డిపో ముందు హమాలీ పని కోసం, సెక్యూరిటీ గార్డ్ కోసం, డిపోలో ఏదైనా సపాయి పని కానీ, ఆఫీస్ బాయ్ గా కానీ పని దొరుకుతదేమో అని గత రెండు నెలలు పగలు రాత్రి అనక టెంటు వేసుకొని కూర్చున్న రోజులు ఉన్నాయి. తీరా ఆరాతిస్తే గతంలో ధర్నా చేసిన హమాలి యూనియన్ సంఘంలో నుండి ఐదుగురు సభ్యులను హమాలి సంఘం యూనియన్ సంఘ సభ్యులకు తెలియకుండా సెక్యూరిటీ గార్డ్ పోస్టింగ్ ఇచ్చినట్లు తెలుసుకున్న చిన్నగనాపూర్ నిరుద్యోగ యువకులు గత వారం రోజుల క్రితం ఐఏంఎల్ డిపో ముందు ధర్నాకు దిగారు. సుమారు 150 వరకు అమాలి యూనియన్ సభ్యులు ఉన్న వారికి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఐఎంఎల్ డిపోలో సెక్యూరిటీగా ఒక్కరోజు డ్యూటీ చేస్తున్నారని తెలుసుకున్నారు. గ్రామ యువకులు వారిని బయటకు పంపేంతవరకు డిపో ముందు ధర్నా చేస్తామని చెప్పడంతో కొల్చారం పోలీసులు డిపో వద్దకు చేరుకొని నిరుద్యోగ యువకులను సముదాయించి మీరు ఏమైనా మాట్లాడుకోవాల్సి ఉంటే మీ ఊరు పెద్దల సమక్షంలో మాట్లాడుకోవాలని నిరుద్యోగ యువకులకు సముదాయించడంతో అక్కడి నుండి యువకులు వెళ్లిపోయారు.

**ఐఎంఎల్ డిపోలో సెక్యూరిటీ గార్డుల సమస్య...**

గత వారం రోజుల క్రితం ఐఎంఎల్ డిపోలో సెక్యూరిటీ గార్డ్ పోస్టుల కోసం చిన్న ఘనపూర్ గ్రామానికి చెందిన నిరుద్యోగ యువకులు కొంతమంది పెద్దలు, గ్రామ ప్రజల సమక్షంలో చిన్నగన్పూర్ గ్రామానికి చెందిన నిరుద్యోగ యువకులకు సెక్యూరిటీ గార్డ్ పోస్టులు ఇవ్వాలని చిట్టీల ద్వారా నిర్ణయించారు. వారి సమక్షంలోనే పేర్లను కూడా నిర్ణయించిన విషయం అందరికీ తెలిసిందే? ఇప్పటివరకు వారిని సెక్యూరిటీ పోస్ట్ కొంత మంది గ్రామ పెద్దలు, గ్రామ ప్రజల సమక్షంలో నిర్ణయించిన వారిని ఎందుకు సెక్యూ రిటీ గార్డు పోస్టు ఇవ్వకపోవడంపై చిన్న ఘనపూర్ గ్రామంలో గందరగోళం నెలకొంది.

# ప్రతి నిరుపేదను ఆదుకునే ప్రజా నాయకుడు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్


## -బిఆర్ఎస్ నాయకులు



**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**
ప్రతి ఒక్క నిరుపేదను ఆదుకునే ప్రజా నాయకులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం చింతల్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కెపి వివేకానంద్ నాయకత్వంలో మంజూరైన మొత్తం 140 మంది లబ్ధిదారులకు రూ.49,34,500/- విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను నియోజకవర్గానికి చెందిన పలు డివిజన్ల చెందిన ప్రజాప్రతినిధులు, నాయకుల చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఆపదలో ఉన్న ప్రతీ ఒక్క నిరుపేదను అందుకునేందుకు అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి ముఖ్యమంత్రి సహాయనిధి అందేలా చూస్తున్నామని, ఆరోగ్య సమస్యలతో ఆర్థికంగా కుదేలైన నిరుపేదలకు ఈ సాయం ఎంతో అవసరమవుతుంది అని అన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై చేరికలు

## కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలోనికి భారీగా చేరికలు కావడం హర్షణీయమని కోలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. సోమవారం దేవేందర్ నగర్ డబల్ బెడ్ రూమ్ బిఆర్ఎస్ పార్టీ జగన్ నాథ్, పి శ్రీనివాస్, ఏ సత్యనారాయణ , ఎస్ ప్రసాద్, నాగరాజు, విజయ్ జి , డి ఆనంద్ నాయకులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం 6గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తూ వస్తుందని తెలిపారు. ప్రతి తెల్ల కార్డుదారునికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ కార్డుల పంపిణీ, ఏ ప్రభుత్వం చేయని పనిని ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు

# సుభాష్ నగర్ వర్షపు నీటి పైప్లైన్ ఏర్పాటుకు అడ్డంకులు తొలగించాలి

## డిప్యూటీ కమిషనర్ నరసింహకి వినతిపత్రం అందజేత




**కుత్బుల్లాపూర్,ప్రజాజ్వాల:**
నియోజకవర్గంలోని ఉమామహేశ్వర్ కాలనీ, సుభాష్ నగర్ సహా పలు కాలనీలు ప్రతి ఏడాది ఫాక్స్ సాగర్ నిండిపోవడం వల్ల జలమయమై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు స్థానిక హ్యాట్రిక్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ విప్ కేపీ వివేకానంద సూచనలతో ఉమామహేశ్వర్ కాలనీ నుండి ఫాక్స్ సాగర్ తూము మీదుగా కెమికల్ నాలా వరకు వర్షపు నీటి పైప్లైన్ ఏర్పాటుకు అధికారులు చర్యలు చేపట్టారు. మొదటి విడతలో ఫాక్స్ సాగర్ స్లూస్వాల్ వరకు పైప్లైన్ ఏర్పాటయ్యింది.రెండో విడతలో స్లూస్వాల్ నుండి సుభాష్ నగర్ మీదుగా కెమికల్ నాలా వరకు పనులు చేయాల్సి ఉన్నప్పటికీ, కొంతమంది వ్యక్తులు లేఔట్ రోడ్డును ఆక్రమించి షెడ్లు, గోడౌన్ నిర్మించారు. ఇటీవల ఎమ్మెల్యే వివేకానంద ఇరిగేషన్ అధికారులతో సర్వే నిర్వహించి, రోడ్డును ఆక్రమించిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్ కలిసి డిప్యూటీ కమిషనర్ నరసింహకి వినతిపత్రం అందజేసి, ఆక్రమణలను తొలగించి పైప్లైన్ ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

# మహాదేవపురం కాలనీలో రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలి

## ప్రజావాణిలో కాలనీవాసుల వినతి

**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**
కుత్బుల్లాపూర్ మండలం గాజులం ారం డివిజన్ మహాదేవ పురం కాలనీలో నెలకొన్న రెవెన్యూ సమస్యలపై గతంలో మంత్రి పోగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశామని కాలనీవాసులు తెలిపారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టర్ కు లెటర్ ఫార్వర్డ్ చేయడం జరిగిందని మంత్రి ఇచ్చిన లెటర్ ను కలెక్టర్ ఆఫీసులో జాయింట్ కలెక్టర్ కి ప్రజావాణి లో అందజేశారు.ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి,జగదీశ్వర్ రెడ్డి, నరేందర్ రెడ్డి,రామచంద్ర రెడ్డి, రామకృష్ణారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.





## బుమ్రా ఓ పిల్లబచ్చా.. 6 బంతుల్లో 6 సిక్సర్లు కొడతానన్నాడు.. కట్‌చేస్తే..



పాకిస్తాన్ తరపున డాషింగ్ బ్యాట్స్‌మన్ అబ్దుల్లా షఫీక్ టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో నాలుగు సార్లు సున్నా వద్దే ఔటయ్యాడు. కానీ అతను నాలుగు సార్లు కూడా గోల్డెన్ డక్ బాధితుడు కాలేదు. ఆసియా కప్ 2025లో భారత్, పాకిస్తాన్ మధ్య మ్యాచ్‌కు ముందు, మాజీ క్రికెటర్ పాకిస్తాన్ ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ సైమ్ అయూబ్ గురించి కీలక ప్రకటన చేశాడు. జస్ప్రీత్ బుమ్రా వేసిన ఆరు బంతుల్లో సైమ్ అయూబ్ ఆరు సిక్సర్లు కొట్టగలడని పాకిస్తాన్ మాజీ క్రికెటర్ తన్వీర్ అహ్మద్ పొగడ్తలతో హోరెత్తించాడు. అతనికి అలాంటి సామర్థ్యం ఉందంటూ చెప్పుకొచ్చాడు. కానీ, భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో, హార్దిక్ పాండ్యా వేసిన తొలి బంతికే జస్ప్రీత్ బుమ్రాకు సులభమైన క్యాచ్ ఇచ్చి సైమ్ అయూబ్ ఔటయ్యాడు. కనీసం తన ఖాతా కూడా తెరవలేకపోయాడు. ఈ విధంగా, సైమ్ అయూబ్ మొదటి బంతికే ఔటయ్యాడు. అంటే ఆసియా కప్ రెండో మ్యాచ్‌లో వరుసగా రెండోసారి గోల్డెన్ డక్‌గా అవుటయ్యాడు. అంతకుముందు, అయూబ్ ఒమన్‌పై తన ఖాతా తెరవలేకపోయాడు. ఈ విధంగా, తన్వీర్ అహ్మద్ ఆరు సిక్సర్ల గురించి మాట్లాడుతుంటే ఆసియా కప్‌లో గత రెండు మ్యాచ్‌లలో ఒక్క పరుగు కూడా సాధించలేకపోయాడు ఈ పాక్ ప్లేయర్. దీంతో పాకిస్తాన్‌కు మంచి ఆరంభం లభించడం లేదు. సైమ్ అయూబ్ గురించి చెప్పాలంటే, అంతర్జాతీయ క్రికెట్‌లో వరుసగా రెండు లేదా అంతకంటే ఎక్కువ సార్లు గోల్డెన్ డక్ బాధితుడిగా మారిన పాకిస్తాన్ తరపున రెండవ బ్యాట్స్‌మన్ అయ్యాడు. పాకిస్తాన్ తరపున డాషింగ్ బ్యాట్స్‌మన్ అబ్దుల్లా షఫీక్ టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో నాలుగు సార్లు సున్నా వద్దే ఔటయ్యాడు. కానీ అతను నాలుగు సార్లు కూడా గోల్డెన్ డక్ బాధితుడు కాలేదు.

## ఐసీసీలో సిరాజ్ సంచలనం.. ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుతో రికార్డు!



భారత ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్ను ఐసీసీ మెన్స్ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు వరించింది. ఈ రేసులో న్యూజిలాండ్, వెస్టిండీస్ ఆటగాళ్ల నుండి అతనికి గట్టి పోటీ ఉన్నప్పటికీ, చివరకు విజయం అతడిదే అయింది. ఆగస్టు 2025కి గాను ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డును దక్కించుకున్నాడు. భారత ఫాస్ట్ బౌలర్ మొహమ్మద్ సిరాజ్ ఐసీసీ మెన్స్ ప్లేయర్ ఆఫ్ ది మంత్ గా ఎంపికయ్యారు. ఈ రేసులో న్యూజిలాండ్, వెస్టిండీస్ ఆటగాళ్ల నుండి ఆయనకు గట్టి పోటీ ఎదురైంది. కానీ, చివరికి సిరాజ్ విజయం సాధించారు. ఆగస్టు 2025 నెలకిగాను ఆయనకు ఈ అవార్డు లభించింది. సిరాజ్‌తో పాటు ఈ రేసులో మ్యాట్ హెన్రీ, జైడెన్ సీల్స్ కూడా నామినేట్ అయ్యారు. కానీ, భారత పేసర్ వారిద్దరిపై పైచేయి సాధించారు. ఇంగ్లాండ్ పర్యటనలో టెస్ట్ సిరీస్‌ను డ్రా చేయడంలో మొహమ్మద్ సిరాజ్ పాత్ర చాలా కీలకంగా ఉంది. 5 టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ 2-2తో సమంగా ముగిసింది. అందులో మొహమ్మద్ సిరాజ్ బంతితో అత్యంత విజయవంతమైన ఆటగాడిగా నిలిచారు. అతను 5 టెస్టుల 9 ఇన్నింగ్స్‌లలో అత్యధికంగా 23 వికెట్లు తీశారు. ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో సిరాజ్ 2 సార్లు 5 వికెట్లు, 1 సారి 4 వికెట్లు తీసి అద్భుతం చేశారు. ఆయన 32.43 సగటుతో 23 వికెట్లు పడగొట్టారు. ఇంగ్లాండ్‌తో జరిగిన 5 టెస్టుల సిరీస్‌లో సిరాజ్ అత్యధిక వికెట్లు తీసిన ఆటగాడు మాత్రమే కాదు. ఆయన అత్యధికంగా 1113 బంతులు కూడా వేశారు. సిరాజ్‌కు ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డును గెలిపించడంలో ఆయన ఓవల్ టెస్ట్‌లో వేసిన స్పెల్ నిర్ణయాత్మక పాత్ర పోషించింది. ఆగస్టు నెలలో ఆయన ఆడిన ఏకైక టెస్ట్ అదే, దానివల్లే ఆయనకు ఈ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు లభించింది. కుడిచేతి వాటం ఫాస్ట్ బౌలర్ మొహమ్మద్ సిరాజ్ ఓవల్ టెస్ట్ రెండు ఇన్నింగ్స్‌లలో కలిపి 21.11 సగటుతో మొత్తం 9 వికెట్లు తీసుకున్నారు. ఆయన అద్భుతమైన ప్రదర్శన టీమిండియా ఆ టెస్ట్‌ను గెలవడానికి, సిరీస్‌ను డ్రా చేయడానికి కూడా సహాయపడింది. ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో అన్ని టెస్టులు ఆడిన ఏకైక భారత పేసర్ మొహమ్మద్ సిరాజ్ మాత్రమే. ఆగస్టు 2025 కోసం ఐసీసీ మెన్స్ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అయిన తర్వాత సిరాజ్ మాట్లాడుతూ.. ఈ అవార్డు తనకు చాలా ప్రత్యేకం అని అన్నారు. ఆండర్సన్-టెండూల్కర్ సిరీస్ చాలా జ్ఞాపకాలను మిగిల్చిందని, రెండు జట్ల మధ్య గట్టి పోటీ జరిగిందని చెప్పారు. సిరాజ్ ఇంకా మాట ్లాడుతూ.. ఈ అవార్డు తనకెంత ముఖ్యమో తన సపోర్ట్ స్టాఫ్, మిగతా ఆటగాళ్లకు కూడా అంతే ముఖ్యం అని చెప్పారు. ఇది తనపై వారు ఉంచిన నమ్మకానికి దక్కిన విజయం అని తెలిపారు. భారత జెర్సీలో తన లక్ష్యం ఎప్పుడూ తన అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడమే అని అన్నారు.

## పాకిస్తాన్‌ను ఓడించిందన్న సంతోషం అరక్షణం కూడా లేకపాయే.. టీమిండియాకు ఊహించని భారీ నష్టం



ఆసియా కప్ 2025లో అత్యంత ఉత్కంఠభరితమైన మ్యాచ్ భారత్, పాకిస్తాన్ మధ్య దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరిగింది. ఈ మ్యాచ్‌లో భారత జట్టు అద్భుతమైన ఆటతీరుతో పాకిస్తాన్‌ను 7 వికెట్ల తేడాతో ఓడించింది. ఈ విజయంతో టీమిండియా ఈ టోర్నమెంట్‌లో వరుసగా రెండవ విజయాన్ని నమోదు చేసింది. ఆసియా కప్ 2025లో అత్యంత ఆసక్తికరమైన మ్యాచ్ భారత్, పాకిస్థాన్ మధ్య దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరిగింది. ఈ మ్యాచ్‌లో భారత జట్టు అద్భుతంగా ఆడి పాకిస్థాన్‌ను 7 వికెట్ల తేడాతో ఓడించింది. ఈ విజయంతో భారత జట్టు టోర్నమెంట్‌లో వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. ఈ గెలుపుతో టీమిండియా దాదాపుగా సూపర్-4కు అర్హత సాధించింది. అయితే, ఈ అద్భుతమైన ప్రదర్శన తర్వాత కూడా టీమిండియాకు ఒక పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. పాయింట్స్ టేబుల్‌లో భారీ నష్టం ఎదుర్కొంది. గ్రూప్-ఎలో భారత్, పాకిస్థాన్, ఒమన్, యూఏఈ జట్లు ఉన్నాయి. టీమిండియా తమ మొదటి రెండు మ్యాచ్‌లలో గెలిచి 4 పాయింట్లు సాధించి టేబుల్‌లో అగ్రస్థానంలో ఉంది. అయితే, నెట్ రన్ రేట్ విషయంలో మాత్రం టీమిండియాకు నష్టం జరిగింది. యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో భారత్ పవర్ ప్లేలోనే మ్యాచ్‌ను ముగించింది. దీనితో భారత్ నెట్ రన్ రేట్ 10.483కు చేరుకుంది. కానీ, పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 128 పరుగుల లక్ష్యాన్ని 15.5 ఓవర్లలో ఛేదించడం వల్ల టీమిండియా నెట్ రన్ రేట్ ఇప్పుడు 4.793కి తగ్గింది. ఈ టోర్నమెంట్‌లో పాకిస్థాన్‌కు భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో మొదటి ఓటమి ఎదురైంది. దీనితో అది గ్రూప్-ఎ పాయింట్స్ టేబుల్‌లో రెండో స్థానంలో ఉంది. రెండు మ్యాచ్‌ల తర్వాత ఆ జట్టుకు 2 పాయింట్లు ఉన్నాయి. కానీ, ఈ ఓటమి వారి నెట్ రన్ రేట్‌పై నేరుగా ప్రభావం చూపింది. పాకిస్థాన్ ఎన్ఆర్ఆర్ గతంలో 4.650 ఉండగా, ఇప్పుడు 1.649కి పడిపోయింది. ఒమన్, యూఏఈ జట్లు తమ మొదటి మ్యాచ్‌లలో ఓడిపోయి ఇప్పటివరకు ఎలాంటి పాయింట్లు సాధించలేదు. గ్రూప్-బిలో ఆఫ్ఘనిస్తాన్ జట్టు అగ్రస్థానంలో ఉంది. అది ఒక మ్యాచ్ ఆడి, అందులో గెలిచి 2 పాయింట్లు సాధించింది. దాని నెట్ రన్ రేట్ 4.700 ఉంది. శ్రీలంక కూడా ఒక మ్యాచ్ గెలిచి 2 పాయింట్లు సాధించినప్పటికీ, దాని నెట్ రన్ రేట్ 2.595 ఉండటం వల్ల రెండో స్థానంలో ఉంది. బంగ్లాదేశ్, హాంకాంగ్ జట్లు తమ మొదటి మ్యాచ్‌లలో ఓడిపోయి ఇప్పటివరకు ఎలాంటి పాయింట్లు సాధించలేదు. గ్రూప్-ఎలో భారత్ వరుసగా రెండు విజయాలు సాధించి సూపర్-4కు చాలా దగ్గరగా చేరుకుంది. పాకిస్థాన్ కూడా ముందుకు వెళ్లాలంటే మిగిలిన మ్యాచ్‌లలో తప్పనిసరిగా గెలవాలి. గ్రూప్-బిలో ప్రస్తుతం ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంక జట్లు బలమైన పోటీదారులుగా కనిపిస్తున్నాయి.

## ఒకప్పుడు కారులో వెళ్లడానికే కష్టపడ్డాడు.. నేడు తన దగ్గర ఉన్న లగ్జరీ కార్ల కలెక్షన్ చూస్తే షాక్ అవ్వాల్సిందే



తిలక్ వర్మ తన ప్రదర్శనతో భారత క్రికెట్‌లో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. ఆయన ఆసియా కప్ 2025లో టీమ్‌లో సభ్యుడిగా ఉన్నారు. ఆడిన రెండు మ్యాచ్‌లలోనూ ప్లేయింగ్ 11లో ఉన్నారు. క్రికెట్‌లో క్రీడాకారుడిగా మారడానికి తిలక్ చాలా కష్టపడ్డారు. ఆయన తండ్రి ఒకప్పుడు ఎలక్ట్రీషియన్‌గా పనిచేసేవారు. కానీ ఇప్పుడు తిలక్ వర్మ కోట్లకు అధిపతి. తన అద్భుతమైన ప్రదర్శనతో తిలక్ వర్మ భారత క్రికెట్‌లో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాడు. ఆసియా కప్ 2025 కోసం జట్టులో కూడా ఉన్నాడు. తిలక్ క్రికెటర్‌గా ఎదగడానికి చాలా కష్టపడ్డాడు. అతని తండ్రి ఎలక్ట్రీషియన్‌గా పనిచేసేవారు. కానీ ఇప్పుడు తిలక్ వర్మ కోట్లకు అధిపతి. అతని మొత్తం ఆస్తులు, కార్ల కలెక్షన్, ఐపీఎల్, బీసీసీఐ నుండి ఎంత జీతం పొందుతున్నాడో తెలుసుకుందాం. తిలక్ వర్మ గురించి..తిలక్ వర్మ నవంబర్ 8, 2002న హైదరాబాద్‌లో ఒక తెలుగు కుటుంబంలో జన్మించాడు. అతని తండ్రి నంబూరి నాగరాజు ఎలక్ట్రీషియన్, అతని తల్లి గృహిణి. తిలక్‌కు చిన్నప్పటి నుంచే క్రికెట్ అంటే చాలా ఇష్టం. 11 సంవత్సరాల వయస్సులో కోచ్ సలీమ్ బయాష్ అతన్ని టెన్నిస్ క్రికెట్ ఆడుతుండగా చూసి, తన దగ్గర చేర్చుకున్నాడు. బయాష్ అతన్ని 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న అకాడమీకి తన స్కూటర్‌పై తీసుకెళ్లేవాడు. ఆ తర్వాత తిలక్ వర్మ కుటుంబం అకాడమీ దగ్గరికి మారింది. తిలక్ వర్మ క్రికెట్ కెరీర్ 22 ఏళ్ల తిలక్ వర్మ లెఫ్ట్ హ్యాండ్ బ్యాట్స్‌మన్. అతను రైట్ హ్యాండ్ ఆఫ్-బ్రేక్ బౌలింగ్ కూడా చేస్తాడు. అతను భారతదేశం తరపున వన్డే, టీ20లలో అరంగేట్రం చేశాడు. అతను రెండు సంవత్సరాల క్రితం సెప్టెంబర్ 15, 2023న వన్డేలలో, ఒక నెల ముందు టీ20లలో అరంగేట్రం చేశాడు. భారత్ తరపున 4 వన్డే మ్యాచ్‌లలో 68 పరుగులు చేశాడు. టీ20 విషయానికి వస్తే, 27 అంతర్జాతీయ మ్యాచ్‌లలో 25 ఇన్నింగ్స్‌లలో 780 పరుగులు చేశాడు. అతను 2 సెంచరీలు,3 హాఫ్ సెంచరీలు సాధించాడు. తిలక్ వర్మ ఐపీఎల్ జీతం

2022లో ముంబై ఇండియన్స్ తరపున అరంగేట్రం చేసిన తిలక్ వర్మ ఇప్పటికీ అదే జట్టులో ఉన్నాడు. అతను ఇప్పటివరకు 54 ఐపీఎల్ మ్యాచ్‌లలో 1499 పరుగులు చేశాడు. ఇందులో 8 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. మొదటి సంవత్సరంలో ముంబై ఇండియన్స్ అతన్ని రూ.1.70 కోట్లకు కొనుగోలు చేసింది. గత సీజన్‌లో అతనికి ఒక సీజన్‌కు రూ.8 కోట్లు వచ్చాయి.

తిలక్ వర్మ బీసీసీఐ ఆదాయంతిలక్ వర్మ బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ 2024-2025లో సి కేటగిరీలో ఉన్నాడు. ఇందులో బీసీసీఐ ఆటగాళ్లకు సంవత్సరానికి రూ.కోటి ఇస్తుంది. దీనితో పాటు మ్యాచ్ ఫీజు అదనంగా ఉంటుంది. ప్రతి వన్డే మ్యాచ్‌కు ఫీజు రూ.6 లక్షలు, టీ20కి రూ.3 లక్షలు ఉంటుంది.తిలక్ వర్మ మొత్తం ఆస్తులుఫిబ్రవరి 2025 నాటికి, మీడియా నివేదికల ప్రకారం అతని నికర ఆస్తులు రూ.5 కోట్ల వరకు ఉన్నాయి. అతని ప్రధాన ఆదాయం బీసీసీఐ జీతం, ఐపీఎల్ కాంట్రాక్ట్, ప్రకటనల నుండి వస్తుంది. ఇప్పుడు ఇది మరింత పెరిగి ఉండవచ్చు.తిలక్ వర్మ కార్ కలెక్షన్ తిలక్ వర్మ దగ్గర ధోని, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి ఆటగాళ్లంత పెద్ద కార్ల కలెక్షన్ లేనప్పటికీ, అతని దగ్గర అనేక లగ్జరీ కార్లు ఉన్నాయి. నివేదికల ప్రకారం.. అతని దగ్గర మెర్సిడెస్ బెంజ్ ఎస్-క్లాస్, బీఎమ్‌డబ్ల్యూ 7 సిరీస్ కార్లు ఉన్నాయి. అలాగే, తిలక్ వర్మ ఎస్ఎస్ స్పోర్ట్స్, బోట్ వంటి బ్రాండ్‌లతో ప్రకటనల డీల్స్ ద్వారా కూడా భారీగా సంపాదిస్తున్నాడు. భారత క్రికెట్‌లో అతను తన స్థానాన్ని పటిష్టం చేసుకుంటున్నందున, భవిష్యత్తులో మరిన్ని పెద్ద బ్రాండ్‌లు అతనితో జతకట్టే అవకాశం ఉంది.

## మొన్న ఐపీఎల్.. నేడు దులీప్ ట్రోఫీ గెలిచిన కోహ్లీ దోస్త్..



దులీప్ ట్రోఫీ ఫైనల్‌లో, సెంట్రల్ జోన్ సౌత్ జోన్‌ను 6 వికెట్ల తేడాతో ఓడించింది. బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ మైదానంలో జరిగిన ఫైనల్‌లో రజత్ పాటిదార్ జట్టు విజయం సాధించింది. దీంతో మొన్న ఐపీఎల్ ట్రోఫీ గెలిచిన రజత్, తాజాగా మరో ట్రోఫీ తన ఖాతాలో వేసుకున్నాడు. దులీప్ ట్రోఫీ ఫైనల్లో, సెంట్రల్ జోన్ అద్భుతంగా రాణించి సౌత్ జోన్‌ను 6 వికెట్ల తేడాతో ఓడించింది. దీంతో ఆ జట్టు దులీప్ ట్రోఫీని గెలుచుకుంది. దులీప్ ట్రోఫీని గెలవడానికి కేవలం 65 పరుగులు మాత్రమే అవసరం. దానిని 4 వికెట్లు కోల్పోయి సాధించింది. 194 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడిన యష్ రాథోడ్ దులీప్ ట్రోఫీ విజయానికి హీరో. రజత్ పాటిదార్ మరోసారి తన కెప్టెన్సీ నైపుణ్యాన్ని చూపించాడు. అతని కెప్టెన్సీలో, గెలిచింది. ఇప్పుడు అతను దులీప్ ట్రోఫీలో జట్టును ఛాంపియన్‌గా నిలిపాడు. సెంట్రల్ జోన్ అద్భుతమైన ప్రదర్శన..బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గ్రౌండ్‌లో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో, సౌత్ జోన్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో కేవలం 149 పరుగులకే ఆలౌట్ అయింది. స్పిన్నర్ సరాన్ష్ జైన్ 5 వికెట్లు పడగొట్టగా, కుమార్ కార్తికేయ 4 వికెట్లు తీసి సెంట్రల్ జోన్ విజయాన్ని మొదటి రోజే నిర్ధారించారు. ఆ తర్వాత, సెంట్రల్ జోన్ బ్యాట్స్‌మెన్ విజయాన్ని ఖాయం చేశారు. వారు తమ జట్టును మొదటి ఇన్నింగ్స్‌లో 511 పరుగులకు చేర్చారు. కెప్టెన్ రజత్ పాటిదార్ అద్భుతంగా 101 పరుగులు చేశాడు. యష్ రాథోడ్ 194 పరుగులు చేశాడు. సరాన్ష్ జైన్ కూడా బ్యాటింగ్‌తో తన ప్రతిభను ప్రదర్శించి 69 పరుగులు చేశాడు. ఓపెనర్ డానిష్ మాలేవర్ కూడా 53 పరుగులు చేశాడు. రెండవ ఇన్నింగ్స్‌లో, సౌత్ జోన్ 426 పరుగులు చేసి తిరిగి వచ్చింది. అంకిత్ శర్మ 99 పరుగులు, ఆండ్రీ సిద్ధార్థ్ 84 పరుగులు చేశాడు. కానీ, చివరికి సెంట్రల్ జోన్ జట్టు మ్యాచ్‌ను సులభంగా గెలిచింది. తొలి ప్రయత్నంలోనే డబుల్ సెంచరీ మిస్ అయిన యష్ రాథోడ్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎంపికయ్యాడు. సెంట్రల్ జోన్ ఆల్ రౌండర్ సరాన్ష్ జైన్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ గా ఎంపికయ్యాడు. ఈ టోర్నమెంట్ లో సరాన్ష్ జైన్ 136 పరుగులు సాధించి 16 వికెట్లు కూడా పడగొట్టాడు. కెప్టెన్ రజత్ పాటిదార్ కూడా టోర్నమెంట్ లో ఆధిపత్యం చెలాయించాడు. 3 మ్యాచ్ లలో 76 కంటే ఎక్కువ సగటుతో 382 పరుగులు చేశాడు.

## అభిషేక్ ఏ 1.. పాక్‌పై తుఫాన్ ఇన్నింగ్స్.. కట్ చేస్తే.. 137 మంది బ్యాటర్లకు ఊహించని షాక్



2024 సంవత్సరం నుంచి ఇప్పటివరకు, ప్రపంచవ్యాప్తంగా 137 మంది బ్యాటర్లు టీ20 క్రికెట్‌లో 1000 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు సాధించారు. ఈ లిస్ట్ లో అగ్రస్థానంలో ఎవరున్నారు, ఆ లెక్కలు ఏంటో ఇప్పుడు చూద్దాం.. ఆసియా కప్ 2025లో అభిషేక్ శర్మ డేంజరస్ ఇన్నింగ్స్ టీమిండియా విజయానికి పునాది వేసింది. 16 బంతుల్లో 30 పరుగులు చేసిన అభిషేక్, పాకిస్తాన్‌పై కేవలం 13 బంతుల్లో 31 పరుగులు చేశాడు. పాకిస్తాన్‌పై అభిషేక్ శర్మ 238.46 స్ట్రైక్ రేట్‌తో పరుగులు చేశాడు. ఇలా చేయడం ద్వారా, అతను ఇప్పుడు ప్రపంచంలోని 137 మంది బ్యాటర్లలో నంబర్ 1 అయ్యాడు. అతను టీ20 క్రికెట్‌లో ఎంత డేంజరస్ గా మారాడంటే, గత ఒక సంవత్సరంలో అతను తన పేరుపై ఎన్నో రికార్డులను లిఖించుకున్నాడు.

ఆసియా కప్ 2025లో అభిషేక్ శర్మ డేంజరస్ ఇన్నింగ్స్ టీమిండియా విజయానికి పునాది వేసింది. %ఖూజు%పై 16 బంతుల్లో 30 పరుగులు చేసిన అభిషేక్, పాకిస్తాన్‌పై కేవలం 13 బంతుల్లో 31 పరుగులు చేశాడు. పాకిస్తాన్‌పై అభిషేక్ శర్మ 238.46 స్ట్రైక్ రేట్‌తో పరుగులు చేశాడు. ఇలా చేయడం ద్వారా, అతను ఇప్పుడు ప్రపంచంలోని 137 మంది బ్యాటర్లలో నంబర్ 1 అయ్యాడు. అతను టీ20 క్రికెట్‌లో ఎంత డేంజరస్ గా మారాడంటే, గత ఒక సంవత్సరంలో అతను తన పేరుపై ఎన్నో రికార్డులను లిఖించుకున్నాడు. ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే అభిషేక్ శర్మ ఏం చేశాడు? అతను ఒకేసారి 137 మంది బ్యాట్స్‌మెన్‌లను ఎలా వదిలేశాడు? ఈ ప్రశ్నలకు సమాధానాలు అతను %ు%20 క్రికెట్‌లో చేసిన పరుగుల సంఖ్య, ఆ కాలంలో అతని స్ట్రైక్ రేట్‌కు సంబంధించినవి. 2024 సంవత్సరం నుంచి ఇప్పటివరకు, ప్రపంచవ్యాప్తంగా 137 మంది బ్యాటర్లు టీ20 క్రికెట్‌లో 1000 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు సాధించారు. ఆ బ్యాటర్లలో అభిషేక్ శర్మ నంబర్ వన్ గా నిలిచాడు. ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే అభిషేక్ శర్మ ఏం చేశాడు? అతను ఒకేసారి 137 మంది బ్యాట్స్‌మెన్‌లను ఎలా వదిలేశాడు? ఈ ప్రశ్నలకు సమాధానాలు అతను %ు%20 క్రికెట్‌లో చేసిన పరుగుల సంఖ్య, ఆ కాలంలో అతని స్ట్రైక్ రేట్‌కు సంబంధించినవి. 2024 సంవత్సరం నుంచి ఇప్పటివరకు, ప్రపంచవ్యాప్తంగా 137 మంది బ్యాటర్లు టీ20 క్రికెట్‌లో 1000 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు సాధించారు. ఆ బ్యాటర్లలో అభిషేక్ శర్మ నంబర్ వన్ గా నిలిచాడు. అభిషేక్ శర్మ పరుగుల పరంగా కాదు, 200 లేదా అంతకంటే ఎక్కువ స్ట్రైక్ రేట్ తో 1000ం పరుగులు చేసిన ఏకైక బ్యాట్స్ మాన్ అతనే. ఎడమచేతి వాటం ఓపెనర్ అయిన ఈ ఎడమచేతి వాటం ఓపెనర్ టీ20 క్రికెట్ లో 200 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్ తో 1900 కంటే ఎక్కువ పరుగులు సాధించాడు. అభిషేక్ శర్మ పరుగుల పరంగా కాదు, 200 లేదా అంతకంటే ఎక్కువ స్ట్రైక్ రేట్ తో 1000ం పరుగులు చేసిన ఏకైక బ్యాట్స్ మాన్ అతనే. ఎడమచేతి వాటం ఓపెనర్ అయిన ఈ ఎడమచేతి వాటం ఓపెనర్ టీ20 క్రికెట్ లో 200 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్ తో 1900 కంటే ఎక్కువ పరుగులు సాధించాడు. 2025 ఆసియా కప్‌లో అత్యంత విజయవంతమైన బ్యాట్స్‌మెన్ గురించి చెప్పాలంటే, అభిషేక్ శర్మ మొదటి 2 మ్యాచ్‌ల తర్వాత ఇక్కడ నంబర్ 1 స్థానంలో ఉన్నాడు. అతను 2 మ్యాచ్‌లలో 2 ఇన్నింగ్స్‌లలో 39 బంతులను ఎదుర్కొని 210 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో 61 పరుగులు చేశాడు. ఈ రెండు మ్యాచ్‌లను కలిపి, అభిషేక్ శర్మ బ్యాట్‌తో మొత్తం 6 ఫోర్లు, 5 సిక్సర్లు కొట్టాడు. ఇప్పటివరకు టోర్నమెంట్‌లో, అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాట్స్‌మన్‌గా అభిషేక్ శర్మ ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన అజ్మతుల్లా ఉమర్జాయ్‌తో కలిసి ఉన్నాడు. 2025 ఆసియా కప్‌లో అత్యంత విజయవంతమైన బ్యాట్స్‌మెన్ గురించి చెప్పాలంటే, అభిషేక్ శర్మ మొదటి 2 మ్యాచ్‌ల తర్వాత ఇక్కడ నంబర్ 1 స్థానంలో ఉన్నాడు. అతను 2 మ్యాచ్‌లలో 2 ఇన్నింగ్స్‌లలో 39 బంతులను ఎదుర్కొని 210 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో 61 పరుగులు చేశాడు. ఈ రెండు మ్యాచ్‌లను కలిపి, అభిషేక్ శర్మ బ్యాట్‌తో మొత్తం 6 ఫోర్లు, 5 సిక్సర్లు కొట్టాడు. ఇప్పటివరకు టోర్నమెంట్‌లో, అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాట్స్‌మన్‌గా అభిషేక్ శర్మ ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన అజ్మతుల్లా ఉమర్జాయ్‌తో కలిసి ఉన్నాడు. అభిషేక్ శర్మ వేసిన బలమైన పునాది ఆధారంగా, తొలి టీ20 మ్యాచ్‌లో భారత్ యూఏఈని 9 వికెట్ల తేడాతో ఓడించగా, రెండో మ్యాచ్‌లో భారత్ పాకిస్థాన్‌ను 7 వికెట్ల తేడాతో ఓడించింది. అభిషేక్ శర్మ వేసిన బలమైన పునాది ఆధారంగా, తొలి టీ20 మ్యాచ్‌లో భారత్ యూఏఈని 9 వికెట్ల తేడాతో ఓడించగా, రెండో మ్యాచ్‌లో భారత్ పాకిస్థాన్‌ను 7 వికెట్ల తేడాతో ఓడించింది.

## ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలపై 30,000 సబ్సిడీ.. ఆ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం!



ప్రస్తుతం ఎలక్ట్రిక్ వాహనాల హవా కొనసాగుతోంది. పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగిన తర్వాత వాహనాల కంపెనీలు ఎలక్ట్రిక్ వాహనాలను తయారు చేస్తున్నాయి. ఇక ద్విచక్ర వాహనాలలో కూడా చాలా ఎలక్ట్రిక్‌వి వచ్చాయి. అయితే ఓ ప్రభుత్వం ఎలక్ట్రిక్ ద్విచక్ర వానాలపై ఏకంగా రూ.30,000 వరకు సబ్సిడీ అందించేందుకు నిర్ణయించింది.. ఒడిశా ప్రభుత్వం రాష్ట్రంలో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల రిజిస్ట్రేషన్ సబ్సిడీని రూ20,000 నుండి రూ.30,000 కు పెంచాలని నిర్ణయించింది. రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడానికి ఈ నిర్ణయం తీసుకుంది. ఒడిశా ప్రభుత్వం తన కొత్త డ్రాఫ్ట్ %జుఎ% పాలసీ 2025 లో ఈ నిబంధనను చేర్చింది. ఇది పరిశ్రమ వ్యక్తుల నుండి అభిప్రాయాలు, సూచనలను స్వీకరించిన తర్వాత ఐదు సంవత్సరాల పాటు అమలు చేయనుంది. పాలసీ 2025 ప్రకారం.. ఒడిశా ప్రభుత్వం రాష్ట్రంలో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల రిజిస్ట్రేషన్‌పై ప్రతి %నెౌష్ట్ర% బ్యాటరీ సామర్థ్యానికి రూ.5,000 ప్రోత్సాహకాన్ని అందిస్తుంది. ఈ సబ్సిడీ గరిష్ఠ పరిమితి రూ.30,000. గతంలో ఈ గరిష్ఠ సబ్సిడీ రూ.20,000. ఈ పెరుగుదల రాష్ట్రంలో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలకు డిమాండ్ పెరుగుతుందని ఒడిశా ప్రభుత్వం భావిస్తోంది.

మీడియా నివేదికల ప్రకారం.. ఇప్పుడు అధిక బ్యాటరీ సామర్థ్యం కలిగిన ఎలక్ట్రిక్ స్కూటర్లు, ద్విచక్ర వాహనాలు మార్కెట్లోకి వచ్చాయని, అందువల్ల ప్రభుత్వం సబ్సిడీ మొత్తాన్ని తదనుగుణంగా పెంచాలని నిర్ణయించిందని ఒక ప్రభుత్వ అధికారి తెలిపారు. ద్విచక్ర వాహనాలతో పాటు ఒడిశా ప్రభుత్వం బ్యాటరీతో నడిచే మూడు చక్రాల వాహనాలు, నాలుగు చక్రాల వాహనాలు, టాక్సీలు, ట్రక్కులు, బస్సులకు కూడా సబ్సిడీని అందిస్తుంది. 2030 వరకు అమలులో ఉండే ప్రతిపాదిత %జుఎ% పాలసీ 2025 ప్రకారం.. ఒడిశా ప్రభుత్వం నాలుగు చక్రాల తేలికపాటి మోటారు వాహనాలు (రవాణా) లేదా టాక్సీలకు ఇచ్చే ప్రోత్సాహకాన్ని రూ.1.50 లక్షల నుండి రూ.2 లక్షలకు పెంచుతుందని అధికారి తెలిపారు. విద్యుత్ బస్సుల రిజిస్ట్రేషన్ కోసం ప్రభుత్వం రూ. 20 లక్షల ప్రోత్సాహకాన్ని కూడా ఇస్తుందని ఆయన చెప్పారు.పాలసీ డాక్యుమెంట్ ప్రకారం.. ఒడిశాలో శాశ్వత నివాసితులుగా ఉన్నవారికి ఈ ప్రయోజనం అందుబాటులో ఉంటుంది. ప్రతి లబ్ధిదారుడు ప్రతి ఎలక్ట్రిక్ వాహన విభాగాన్ని ఒక్కసారి మాత్రమే కొనుగోలు చేసినందుకు ప్రోత్సాహకాన్ని పొందవచ్చు. ఈ విభాగంలో పరిశోధన, అభివృద్ధికార్యకలాపాలకు నిధులు సమకూర్చడానికి ముసాయిదా విధానం రూ.15 కోట్ల ప్రత్యేక నిధిని కూడా ప్రతిపాదిస్తుంది.సెప్టెంబర్ 2021లో అమల్లోకి వచ్చిన ఒడిశా ఎలక్ట్రిక్ పాలసీ 2021 రాబోయే నాలుగు సంవత్సరాలలో 20% కొత్త రిజిస్ట్రేషన్లకు ఎలక్ట్రిక్ వాహనాలు దోహదపడాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే ఈ లక్ష్యాన్ని సాధించలేకపోయారు. ఈ కాలంలో ఆ శాతం కేవలం 9% మాత్రమే. అందువల్ల ఈ రంగాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం కొత్త విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. 2030 నాటికి 50% ఎలక్ట్రిక్ వాహనాలను కొత్త రిజిస్ట్రేషన్లలో కలిగి ఉండాలని రాష్ట్రం లక్ష్యంగా పెట్టుకుంది.

## కోరుకున్నచోటే ఆధార్ సెంటర్లు! పోస్టాఫీస్ కొత్త ప్లాన్ సూపర్!




హైదరాబాద్ లోని మలక్ పేట, నాంపల్లి వాసులకు గుడ్ న్యూస్.. ఇకపై ఆధార్ అప్ డేట్, నమోదు వంటి సేవల కోసం ఎక్కడికి వెళ్లే పని లేదు. పోస్టాఫీస్ స్టాఫ్ మీ స్ట్రీట్ కే వచ్చి ఆధార్ సేవలు అందిస్తారు. అంతేకాదు అప్లై చేసుకున్న చోట సెంటర్లు ఏర్పాటు చేస్తారు. మరిన్ని వివరాలు మీ కోసం.. దేశవ్యాప్తంగా ఆధార్ అప్ డేట్ అనేది పెద్ద సమస్యగా మారింది. ఆధార్ అప్ డేట్ కోసం బ్యాంకుల ముందు , ఆధార్ సెంటర్ల ముందు జనం క్యూలు కడుతున్నారు. అందుకే యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా(యూడీఐఏ).. పోస్టాఫీస్ ల ద్వారా ఆధార్ సేవలు అందించాలని నిర్ణయించింది. ఇకపై మీ సేవ కేంద్రాలతో పాటు పోస్టాఫీసుల్లో కూడా ఆధార్ సంబంధిత సేవలు పొందొచ్చు. కొత్తగా ఆధార్ కార్డు నమోదు చేసుకునే వాళ్లు, అడ్రస్, ఫొటో వంటి మార్పులు చేసుకోవాలనుకునే వాళ్లు దగ్గర్లోని పోస్టాఫీసు అధికారులను సంప్రదించొచ్చు. అయితే ఆధార్ అప్ డేట్స్ సేవలను మరింత సులభతరం చేయడానికి హైదరాబాద్ జనరల్ పోస్టాఫీస్ ఓ కొత్త విధానాన్ని అవలంభిస్తోంది. మీ వీధుల్లోనే ఆధార్ సేవలందించేలా ప్లాన్ చేస్తోంది. ఇప్పటికే మలక్‌పేట, నాంపల్లి ప్రాంతాల్లో సేవలు మొదలుపెట్టామని జీపీవో అబిడ్స్ చీఫ్ పోస్ట్‌మాస్టర్ ప్రసాద్ తెలిపారు. పోస్టాఫీస్ సిబ్బంది లోకల్ లోని కమ్యూనిటీ లేదా కాలనీలకు వచ్చి శిబిరాలు ఏర్పాటు చేస్తారు. ఇక్కడ ఒకేసారి 50 నుంచి 200 మంది ఆధార్ సేవలు పొందొచ్చు. కొత్తగా ఆధార్ నమోదు లేదా ఫొటో, పేరు, థంబ్, అడ్రస్, ఫోన్ నంబర్ వంటివి అప్ డేట్ చేసుకోవచ్చు. జీపీవోకి వచ్చి దరఖాస్తు చేసుకుంటే మీరు కోరుకున్న చోట 15 రోజుల్లోగా ఆధార్ సర్వీస్ సెంటర్స్ ఏర్పాటు చేస్తామని అధికారులు చెప్తున్నారు.

# బిజినెస్

## లాభాలతో ప్రారంభమైన మార్కెట్లు.. 21,700 పైన నిఫ్టీ




దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం లాభాలతో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాలు మన సూచీలపై ప్రభావం చూపుతున్నాయి.ఉదయం 9:21 గంటల సమయంలో సెన్సెక్స్ 90 పాయింట్లు పెరిగి 72,116 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 13 పాయింట్లు పుంజుకొని 21,724 వద్ద కొనసాగుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.10 వద్ద ప్రారంభమైంది.సెన్సెక్స్-30 సూచీలో టైటన్, టాటా మోటార్స్, ఎల్అండ్‌టీ, టాటా స్టీల్, హెచ్‌సీఎల్ టెక్, మారుతీ, రిలయన్స్, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫిన్‌సర్వ్, సన్‌ఫార్మా షేర్లు లాభాల్లో కొనసాగుతున్నాయి. బజాజ్ ఫైనాన్స్, టీసీఎస్, ఇన్ఫోసిస్, ఐటీసీ, ఇండస్‌ఇండ్ బ్యాంక్, హెచ్‌యూఎల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, నెస్లే ఇండియా, టెక్ మహీంద్రా, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు నష్టాల్లో ఉన్నాయి.అమెరికా మార్కెట్లు గతవారాన్ని నష్టాలతో ముగించాయి. ఐరోపా సూచీలూ అదే బాటలో పయనించాయి. ఈవారాన్ని నేడు ఆసియా-పసిఫిక్ మార్కెట్లు స్వల్ప లాభాలతో ప్రారంభించాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ బ్రెంట్ చమురు ధర గత 24 గంటల వ్యవధిలో 1.13 శాతం తగ్గి 77.87 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. విదేశీ సంస్థాగత మదుపర్లు శుక్రవారం రూ.1,696.86 కోట్ల విలువ చేసే షేర్లను కొనుగోలు చేశారు. దేశీయ సంస్థాగత మదుపర్లు (%ణ××ం%) రూ.3,497.62 కోట్ల విలువ చేసే షేర్లను విక్రయించారు.భౌగోళిక ఉద్రిక్తతల నేపథ్యంలో ముడిచమురు ధరలపై మదుపర్లు దృష్టి సారించే అవకాశం ఉంది. టెక్ దిగ్గజాలైన టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సీఎల్ టెక్ ఈవారంలోనే ఫలితాలను ప్రకటించనున్నాయి. డిసెంబరు రిటైల్ ద్రవ్యోల్బణం, నవంబరు పారిశ్రామికోత్పత్తి గణాంకాలు వెలువడనున్నాయి. ఈ వారం స్టాక్ మార్కెట్‌లో 4 కంపెనీలు ఐపీఓల ద్వారా సుమారు రూ.1,100 కోట్ల నిధుల్ని సమీకరించబోతున్నాయి. కౌసల్య లాజిస్టిక్స్ షేరు ఎన్ఎస్ఈ ఎమర్జ్ మార్కెట్‌లో నేడు నమోదు కానుంది.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## రోజుకో ఉసిరి తింటే 10 అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు..! తెలిస్తే షాక్ అవుతారు..!



ఉసిరి ఆరోగ్యానికి అద్భుతమైన ఔషధపదార్థం. ఇందులో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండటంతో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరిచి, చర్మ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. గుండె ఆరోగ్యం, కాలేయ పనితీరు, రక్తంలో చక్కెర నియంత్రణలో సహాయపడుతుంది. ప్రతి రోజు ఒక ఉసిరికాయ తీసుకోవడం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ప్రతిరోజు ఒక ఉసిరికాయ నమలడం వల్ల రోగనిరోధక శక్తి గణనీయంగా పెరుగుతుంది. ఉసిరి విటమిన్ సి లో పుష్కలంగా ఉండటంతో శరీరం అంటువ్యా ధులు, వైరస్ లు, ఇతర అనారోగ్యాలతో పోరాడటానికి సహాయపడుతుంది. ఇది ఒక సహజ రక్షణగా పనిచేస్తుంది. ముఖ్యంగా శీతాకాలంలో, కాలుష్యంతో నిండిన వాతావరణంలో ఉన్నప్పుడు.ఉసిరికాయ చర్మం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇందులో విటమిన్ సి తో పాటు యాంటీఆక్సిడెంట్లు ఉండటంతో చర్మానికి అవసరమైన పోషకాలు అందుతాయి. చర్మం ప్రకాశవంతంగా ఉండేందుకు సహాయపడుతుంది. ముడతలను సహజంగా తగ్గిస్తుంది. క్రమం తప్పకుండా ఉసిరిని తీసుకోవడం వలన చర్మం యవ్వనంగా ఉంటుంది.ఉసిరి కడుపు సంబంధమైన సమస్యలను పరిష్కరించడంలో సహాయపడుతుంది. క్రమం తప్పకుండా ఉసిరిని నమలడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. కడుపులో గ్యాస్ట్రిక్ రసాల ఉత్పత్తి సక్రమంగా జరుగుతుంది. ఇది జీర్ణవ్యవస్థను బలపరుస్తుంది. కడుపులో ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలను తగ్గిస్తుంది.ఉసిరి గుండె ఆరోగ్యానికి చాలా ఉపయోగపడుతుంది. దీనివల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. గుండెకు సంబంధించిన రుగ్మతల నుంచి రక్షణ కలిగిస్తుంది. ప్రతిరోజూ ఒక ఉసిరికాయ నమలడం గుండె సంబంధిత సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ఇది సహజమైన మార్గంగా ఉపయోగపడుతుంది.ఉసిరి కాలేయం శుభ్రంగా ఉండటానికి సహాయపడుతుంది. శరీరంలో ఉన్న హానికరమైన విషపదార్థాలను బయటకు పంపే ప్రక్రియలో ఉసిరి కీలక పాత్ర పోషిస్తుంది. కాలేయం ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడే అద్భుతమైన ఫలంగా దీనిని పరిగణించవచ్చు.ఉసిరి జుట్టు ఆరోగ్యం కోసం ఉపయోగపడే ఒక అద్భుతమైన సహజ మార్గం. ఉసిరిని నమలడం వల్ల జుట్టు పెరుగుదల మెరుగుపడుతుంది. చుండ్రు సమస్య తగ్గుతుంది. ఉసిరి జుట్టు నెరవడం వంటి సమస్యలకు అడ్డుకట్ట వేయడంలో సహాయపడుతుంది. జుట్టుకు జీవం ఇచ్చే పోషకాలు ఈ ఉసిరిలో ఉంటాయి.మధుమేహం ఉన్నవారు ప్రతిరోజు ఒక ఉసిరికాయను నమలడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించవచ్చు. ఇది రక్తంలో ఇన్సులిన్ సున్నితత్వాన్ని పెంచుతుంది. తద్వారా చక్కెర స్థాయిలు సక్రమంగా ఉంటాయి. ప్రీ-డయాబెటిక్ పరిస్థితుల్లో ఉన్నవారికి కూడా ఇది ప్రయోజనకరంగా ఉంటుంది.ఉసిరి యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కలిగి ఉండటం వల్ల శరీరంలో మంటలను తగ్గించడంలో సహాయపడుతుంది. కీళ్ళు, కండరాల సమస్యలను పరిష్కరించడానికి ఉసిరి ఒక చక్కని మార్గం. ఇది కీళ్ళ నొప్పిని తగ్గించే సహజ ఔషధంగా పనిచేస్తుంది.ఉసిరి కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. క్రమం తప్పకుండా ఉసిరిని తీసుకోవడం వల్ల దృష్టి సమస్యలు తగ్గుతాయి. కంటి శక్తిని పెంచడంలో, కంటిశుక్లం వంటి సమస్యలను నివారించడంలో ఇది బాగా సహాయపడుతుంది.సిరిలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి వృద్ధాప్య ప్రక్రియను తగ్గిస్తాయి. ఉసిరి శరీరంలోని కణాలకు నష్టం జరగకుండా రక్షిస్తుంది. తద్వారా శరీరం యవ్వనంగా కనిపిస్తుంది.

## కిడ్నీ సమస్యలకు రామబాణం.. వేసవిలో ఈ ఒక్క పండు వారికి అమృతంతో సమానం..

మానవ శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవాలలో మూత్రపిండాలు ఒకటి. శరీరంలో జరిగే ఏ జీవక్రియలోనైనా ఏర్పడే వ్యర్థ పదార్థాలను ఎప్పటికప్పుడూ తొలగించి.. శరీరాన్ని శుభ్రంగా ఉంచేందుకు కిడ్నీలు సాయంచేస్తాయి. కానీ, ఇప్పుడు చాలా మంది అనేక రకాల కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్నారు. అధిక నీటి శాతంతో ఉండే పుచ్చకాయలో టాక్సిన్స్‌ను బయటికి పంపే గుణాలు పుష్కలంగా ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. ఇవి ట్యాక్సిన్‌లను బయటకు పంపడమే కాకుండా మూత్ర పిండాలను హైడ్రేట్?గా ఉంచుతాయని అంటున్నారు.వేసవి మొదలైంది. చాలా ప్రాంతాల్లో ఎండలు మండిపోతున్నాయి. ఈ సీజన్‌లో అతిపెద్ద సమస్యలలో ఒకటి డీహైడ్రేషన్. ఈ సీజన్‌లో అధికంగా చెమట పట్టడం సర్వసాధారణం. దీని కారణంగా శరీరంలో అనేక రకాల సమస్యలు తలెత్తుతాయి. ఈ సీజన్ లో పుచ్చకాయ ప్రతి ఒక్కరూ తినడానికి ఇష్టపడే పండు. కానీ దాని ప్రయోజనాల గురించి చాలా మందికి పెద్దగా తెలియదు. నిజానికి, పుచ్చకాయ మన ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది శరీరంలోని అనేక తీవ్రమైన వ్యాధుల నుండి బయటపడటానికి సహాయపడుతుంది. వేసవిలో ఈ పండు తినడం వల్ల కలిగే ప్రయోజనాలివి..కిడ్నీ వ్యాధులకు రామబాణం..పుచ్చకాయ 92% నీటిని కలిగి ఉన్న పండు. దీని పండ్లు మరియు విత్తనాలు మన ఆరోగ్యానికి చాలా మంచివి. ఇందులో విటమిన్ సి, విటమిన్ ఎ, బి6, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్, ఫాస్పరస్, ఫోలేట్ మరియు కాల్షియం అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి అనేక తీవ్రమైన వ్యాధుల నుండి మనల్ని రక్షించడంలో సహాయపడతాయి. అంతేకాదు ఎవరైతే కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్నారో వారికి ఇది అమృతంతో సమానం అంటారు.40 శాతం విటమిన్ సి..ఇది మూత్రపిండాల నొప్పి, వాపు, ఆకలి లేకపోవడం మరియు మూత్రపిండాల ఇన్ఫెక్షన్లు వంటి వివిధ సమస్యలకు పరిష్కారం. ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో ఒక గ్లాసు పుచ్చకాయ రసం తాగడం చాలా ప్రయోజనకరంగా ఉంటుందని చెబుతారు. అంతేకాకుండా, దీని రసం శరీరం నుండి విషాన్ని తొలగించి మీ మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. పుచ్చకాయలో 40% విటమిన్ సి ఉంటుంది. ఇది ఆస్తమా రోగులకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.ఆహారం జీర్ణమయ్యే సమయంలో ఏర్పడే మలినాలను, వ్యర్థాలను కిడ్నీలు వడకడతాయి. అవి బయటకు వెళ్లడం కూడా ఎంతో ముఖ్యం లేదంటే కిడ్నీలు పాడవుతాయి. పుచ్చకాయలో టాక్సిన్స్?ను బయటికి పంపే గుణాలు పుష్కలంగా ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. ఇవి ట్యాక్సిన్?లను బయటకు పంపడమే ఇన్ఫెక్షన్లు సోకకుండా చేస్తాయి..మీ ముఖం మీద మొటిమలు, నల్లటి వలయాలు మరియు మచ్చలు వంటి చర్మ సమస్యలు ఉంటే, వాటికి పుచ్చకాయ రసాన్ని రాసుకుంటే అవి తగ్గుతాయని నమ్ముతారు. కిడ్నీకి సహాయపడే పండ్లు మీ ముఖం మీ చర్మ సమస్యలను కూడా తగ్గించగలదంటారు. ఎండన పడి వచ్చిన వారికి ముఖం వెంటనే ట్యాన్ అయిపోతుంది. అప్పుడు ఈ పండును ముక్కను ఫ్రిడ్జ్ లో పెట్టి తీసి ముఖానికి కాస్త మర్ధన చేస్తే ఆ ట్యాన్ వెంటనే తొలగిపోతుంది.



# చమట పట్టిస్తున్న మృణాల్ అందాలు



అప్పటి నుంచి సినిమా ఇండస్ట్రీలో అడపాదడపా సినిమాలు చేస్తూనే ఉన్నా ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదు. పుష్కర కాలం క్రితం ఏ ఖామోషియాన్ అనే హిందీ సీరియల్ ద్వారా బుల్లితెరకు పరిచయం అయిన ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్ 2014 లో విట్టిదండు అనే మరాఠి సినిమాతో వెండితెరకు పరిచయం అయ్యింది. అప్పటి నుంచి సినిమా ఇండస్ట్రీలో అడపాదడపా సినిమాలు చేస్తూనే ఉన్నా ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదు. పదేళ్ల తర్వాత ఈ అమ్మడికి సీతారామం సినిమా తో ఒక్కసారిగా పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు దక్కింది. తెలుగు సినిమానే అయినా కూడా అన్ని భాషల ప్రేక్షకులకు మృణాల్ ను ఆ సినిమా దగ్గర చేసింది అనడంలో ఎలాంటి సందేహం లేదు. హీరోయిన్ గా మృణాల్ ప్రస్తుతం సౌత్ లో ఫుల్ బిజీ బిజీగా సినిమాలు చేస్తుంది. తెలుగు లో సీతారామం, హాయ్ నాన్న సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ విజయాలను సొంతం చేసుకుంది.

ఇటీవలే విజయ్ దేవరకొండతో కలిసి ఫ్యామిలీ స్టార్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సినిమా ఫలితంతో సంబంధం లేకుండా మృణాల్ కి మళ్లీ మంచి పేరు వచ్చింది. కెరీర్ ఆరంభంలో మృణాల్ స్కిన్ షో విషయంలో హద్దులు పెట్టుకుని వ్యవహరించేది. కానీ ఇప్పుడు మాత్రం అలాంటి హద్దులు ఏమీ లేవు అన్నట్లుగా అందాల విందు చేస్తోంది. తాజాగా ఒక షో లో మృణాల్ పాల్గొని చేసిన అందాల విందుకు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. నడుము నాభి అందాలను చూపిస్తూ క్లీవేజ్ షో తో మృణాల్ చేసిన షో కుర్రకారుకు ముచ్చెమటలు పట్టించింది అంటూ నెట్టింట కామెంట్స్ వస్తున్నాయి. నిజంగానే ఈ ఫోటోలు చూస్తూ ఉంటే చూపు తిప్పుకోలేక పోతున్నామని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం తెలుగు లో రెండు సినిమాలకు సంబంధించిన చర్చలు జరుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. మరో వైపు హిందీ మరియు తమిళ సినిమా ఇండస్ట్రీలో కూడా ఈ అమ్మడు సినిమాలు చేసేందుకు రెడీగా ఉంది. మొత్తానికి ఇంతటి భారీ అందాలు ఉన్నాయి కనుక కెరీర్ లో ఇంత ఆలస్యంగా అయినా మృణాల్ సక్సెస్ అయ్యి, బిజీ అయ్యిందని విశ్లేషకులు అంటున్నారు.

# రాజాసాబ్ అందుకేనా అంత వరకూ!



రాజాసాబ్ అసలు రంగు ఇప్పుడిప్పుడే బయట పడుతుందా? రిలీజ్ విషయంలో ఇంతకాలం జరిగిందంతా ఓ దోబూచులాటేనా? అంటే అవుననే అనాలేమో. రిలీజ్ విషయంలో ఇంతకాలం జరిగిందంతా ఓ దోబూచులాటేనా? అంటే అవుననే అనాలేమో. ప్రభాస్ కథానాయకుడిగా మారుతి దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా ది రాజాసాబ్ పట్టాలెక్కిన సంగతి తెలిసిందే. రిలీజ్ విషయంలో గత ఏడాది జరిగిన ప్రచారం పక్కన బెడితే? 2025 లో ఏ రేంజ్ లో ప్రచారం జరిగిందో తెలిసిందే. జనవరి నుంచి సినిమా రిలీజ్ అవుతుంది? అనే ప్రచారం మొదలైంది. సంక్రాంతి సీజన్ పోయిన తర్వాత మార్చి రిలీజ్ అన్నారు. అక్కడ నుంచి ఏప్రిల్ , మే నెలలు కూడా తెరపైకి వచ్చాయి. ఇదంతా చూసి చిత్రీకరణ పూర్తయినా పోస్ట్ ప్రొడక్షన్ పనులు జాప్యం కారణంగానే రిలీజ్ వాయిదా పడుతుందన్నది జనాల్లోకి వెళ్లిపోయింది. అందుకు తగ్గట్టు యూనిట్ కూడా అంతే తెలివిగా వ్యవహ రించింది. సినిమాపై బజ్ ఎక్కడా తగ్గకుండా జరిగిన ప్రచారాన్ని అలాగే వదిలేసారు. ఏనాడు రిలీజ్ ప్రచారాన్ని ఖండించలేదు. సినిమా గురించి రాస్తే అదో ప్రచారంగా భావించారు. జనాల్లో నలుగుతోన్న ప్రచారాన్ని ఖండించి ఆపేయడం ఎందుకు అనుకున్నారో? ఏమో గానీ రిలీజ్ ప్రచారాన్ని ఏనాడు ఖండించలేదు. అదిగో పులి ఇదిగో తోక అన్నట్లే: ఆ తర్వాత ఆగస్టు..దసరా అంటూ తెరపైకి రాగా? ఈసారి మాత్రం డిసెంబర్ లో రిలీజ్ పక్కా అని అధికారికంగా ప్రకటనిచ్చారు. కానీ కొన్ని రోజులకే డిసెంబర్ లో కష్టమంటూ తేల్చేసారు. కొత్తగా జనవరి రిలీజ్ అంటూ మరో ప్రచారం జరుగుతోంది. దీంతో మరోసారి షూటింగ్ డిలే కారణమే తెరపైకి వస్తోంది. ఈ సినిమాకు సంబంధించిన కొత్త షెడ్యూల్ ఈనెల 18 నుంచి కేరళలో మొదలవుతుంది. అక్కడ ప్రభాస్ పై ఓ పాట చిత్రీకరించనున్నారు. దీంతో షూటింగ్ పూర్తవుతుందనుకుంటున్నారా? అబ్బే అదేం కాదు. అనంతరం గ్రీస్ లో మరో షెడ్యూల్ నిర్వహిస్తారు. ఈ రెండు సన్నివేశాల్ని బట్టి అర్దమైంది ఏంటంటే? సినిమా షూటింగ్ చాలా నెమ్మదిగానే జరుగుతోందని క్లారిటీ వస్తోంది. అయితే మధ్యలో కార్మికుల సమ్మె కారణంగా షూటింగ్ కొన్ని రోజుల పాటు షూటింగ్ నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో కొంత జాప్యం జరిగింది. ఆ కారణంగానే జనవరి కి రిలీజ్ వాయిదా పడిందన్న మాట అంతే బలంగా వినిపిస్తోంది.

# ఎన్టీఆర్‌కి ఇదే కావాలి... రవికి ఫ్యాన్స్ విజ్ఞప్తి



ఎన్టీఆర్ 'దేవర' సినిమాతో గత ఏడాది దసరా ముందు ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. అనిరుధ్ అందించిన సంగీతం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ముఖ్యంగా ఆయుధ పూజ పాటతో పాటు రెండు పాటలు సినిమా స్థాయిని పెంచాయి. సినిమాలోని పలు సన్నివేశాలు అనిరుధ్ మ్యాజిక్ చేసి మ్యూజిక్‌తో లేపాడు. అద్భుతమైన నేపథ్య సంగీతంకు ప్రతి ఒక్కరూ ఫిదా అవుతున్నారు. అలాంటి బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ మళ్లీ ఎన్టీఆర్ సినిమాకు ఎప్పుడూ వింటామని ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం వార్ 2 సినిమాలో ఎన్టీఆర్ నటిస్తున్నాడు. ఆ సినిమా మ్యూజిక్ రెగ్యులర్ బాలీవుడ్ సినిమా మార్క్‌తో ఉంటుంది అనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.వార్ 2 బీజీఎం నుంచి ఫ్యాన్స్‌లో పెద్దగా అంచనాలు లేవు. కానీ ఆ సినిమా తర్వాత ఎన్టీఆర్ నటించబోతున్న సినిమా బీజీఎంపై అంచనాలు భారీగా ఉన్నాయి. కేజీఎఫ్, సలార్ సినిమాల మేకర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఎన్టీఆర్ సినిమా రూపొందబోతుంది. అందుకు సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చింది. ఈ ఏడాదిలో ఎన్టీఆర్‌తో సినిమాను మొదలు పెట్టబోతున్న ప్రశాంత్ నీల్ ఇప్పటికే తమ కాంబో మూవీకి సంగీతాన్ని రవి బస్రూర్ అందించబోతున్నారు అంటూ అధికారికంగా ప్రకటించారు. ఇటీవల ఎన్టీఆర్ స్వయంగా వెళ్లి రవి బస్రూర్ స్టూడియోలో సందడి చేశారు. ఎన్టీఆర్‌పై తనకు ఉన్న అభిమానంతో ప్రత్యేకంగా ఒక మ్యూజిక్‌ను రూపొందించి వీడియోను విడుదల చేశాడు.రవి బస్రూర్ ఆ మధ్య బ్యాక్ టు బ్యాక్ నిరాశ పరిచారు. దాంతో ఎన్టీఆర్ ఫ్యాన్స్‌లో ఒకింత ఆందోళన వ్యక్తం అయ్యింది. ఎట్టకేలకు రవి తన స్థాయికి తగ్గ బీజీఎంతో వచ్చాడు. తాజాగా కన్నడంలో వచ్చిన మార్కో సినిమాకు రవి బస్రూర్ సంగీతాన్ని అందించారు. ముఖ్యంగా సినిమాకు ఆయన అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అదిరి పోయింది. అద్భుతమైన సంగీతం సినిమా స్థాయిని రెండు మూడు రెట్లు పెంచింది అంటూ రివ్యూలు వచ్చాయి. ముఖ్యంగా యాక్షన్ సన్నివేశాల్లో, హీరో విలన్‌ల ఎలివేషన్ సీన్స్‌లో వచ్చే బీజీఎంకి ప్రేక్షకులు సీటు అంచున కూర్చోవాల్సిందే. ఆ స్థాయిలో అద్భుతమైన సంగీతాన్ని అందించిన రవి వర్క్‌కి ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు.ఎన్టీఆర్‌తో ప్రశాంత్ నీల్ తీయబోతున్న సినిమాలోనూ ఇలాంటి అద్భుతమైన బీజీఎంను అందించాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ఎన్టీఆర్ వంటి మాస్ హీరోకు యాక్షన్ సన్నివేశాల్లో రవి బస్రూర్ నుంచి అలాంటి సంగీతం పడితే కచ్చితంగా మరో రేంజ్‌లో సినిమా ఉండటం ఖాయం. ప్రశాంత్ నీల్ మరోసారి కేజీఎఫ్, సలార్ వంటి భారీ యాక్షన్ సినిమాను ఎన్టీఆర్ తో తీయాలి, రవి బస్రూర్ నుంచి అలాంటి అద్భుతమైన సంగీతం రావాలి అంటూ ఫ్యాన్స్ బలంగా కోరుకుంటున్నారు. నెట్టింట ఎన్టీఆర్ ఫ్యాన్స్ ప్రస్తుతం రవి బస్రూర్ బీజీఎం బిట్స్‌ను షేర్ చేస్తూ ఉన్నారు. ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబో మూవీ కోసం వారంత ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



# ప్రియాంక చోప్రా 4 లగ్జరీ అపార్ట్‌మెంట్‌ల అమ్మకం

గ్లోబల్ ఐకన్ ప్రియాంక చోప్రా జోనాస్ భర్త నిక్ జోనాస్ తో కలిసి అమెరికాలో నివశిస్తున్న సంగతి తెలిసిందే. హాలీవుడ్ సినిమాల్లో నటిస్తూనే, ప్రస్తుతం భారతీయ సినిమాల్లో నటించేందుకు ముంబైలో అడుగుపెట్టింది. ఇటీవల హైదరాబాద్ లో తన తాజా సినిమా చిత్రీకరణ కోసం బస చేసింది. మహేష్ – రాజమౌళి కాంబినేషన్ లోని ఎస్.ఎస్.ఎం.బి 29 చిత్రంలో పీసీ నటిస్తోంది. ఈ సినిమా షూటింగుల కోసం జక్కన్న టీమ్ తో బిజీగా ఉంది పీసీ.ఇంతలోనే ప్రియాంక చోప్రా తన ముంబై ఆస్తుల అమ్మకం గురించిన సమాచారం అందింది. ముంబైలోని అంధేరి వెస్ట్‌లోని నాలుగు హై ఎండ్ అపార్ట్‌మెంట్‌లను మొత్తం రూ.16.17 కోట్లకు సేల్ చేసిందని ప్రఖ్యాత ఇండెక్స్‌ట్యాప్ వివరాలు వెల్లడిస్తున్నాయి.

లోఖండ్‌వాలా కాంప్లెక్స్‌లోని ఒబెరాయ్ స్కై గార్డెన్స్‌లో ఉన్న భారీ భవంతిలో 18వ అంతస్తులో రెండు ఫ్లాట్లు, 19వ అంతస్తులో ఒక ఫ్లాట్ ని కలిపి విక్రయించారని తెలుస్తోంది.18వ అంతస్తులోని 1,075 చదరపు అడుగుల అపార్ట్‌మెంట్‌ను రూ.3.45 కోట్లకు అమ్మేశారు. ఒక పార్కింగ్ స్థలం సహా ఈ అపార్ట్ మెంట్ కోసం రూ.17.26 లక్షల స్టాంప్ డ్యూటీ చెల్లించారు. అదే అంతస్తులో మరో 885 చదరపు అడుగుల యూనిట్ రూ.2.85 కోట్లు పలికగా, రూ.14.25 లక్షల స్టాంప్ డ్యూటీ చెల్లించారు. మూడో అపార్ట్ మెంట్ ధర సుమారు 9కోట్లు ఉంటుందని సమాచారం. ఓవరాల్ గా మూడు అపార్ట్ మెంట్లు కలిపి 16.17 కోట్లు పలికాయి.

# రెండేళ్లు మహేష్‌కి వనవాసం తప్పదు!



చ ఎస్ ఎస్ ఎంబీ 29 షూటింగ్ ఒడిశాలో జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రాజమౌళి అండ్ కో స్పాట్ కు చేరుకుని కీలక నటులపై షూటింగ్ మొదలు పెట్టారు. ఎస్ ఎస్ ఎంబీ 29 షూటింగ్ ఒడిశాలో జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రాజమౌళి అండ్ కో స్పాట్ కు చేరుకుని కీలక నటులపై షూటింగ్ మొదలు పెట్టారు. ఈ నేపథ్యంలో తాజాగా సూపర్ స్టార్ మహేష్ కూడా బుధవారం ఒడిశాకు చేరుకున్నారు. అనంతరం దేవ్ మాలి పర్వతంపై బస చేసే ప్రాంతానికి వెళ్లారు. ఆయనతో పాటు వెంట మలయాళం హీరో పృధ్వీరాజ్ సుకుమారన్ కూడా ఉన్నారు. ఈ చిత్రంలో పృధ్వీరాజ్ నటిస్తున్నాడా? లేదా? అని ఇంత వరకూ సందేహాలుండేవి. తాజాగా ఒడిశాలో ఆయన కూడా కనిపించడంతో పృథ్వీ ఎంట్రీ కూడా కన్ఫమ్ అయింది. ఈనెల 28 వరకూ తోలోమాలి, దేవ్ మాలి, మాచ్ ఖండ్ ప్రాంతాల్లో ఎంపిక చేసిన లొకేషన్లలో షూటింగ్ జరుతుంది. తోలోమాలి ప్రాంతంపై ఇప్పటికే చిత్రీకరణ కోసం ప్రత్యేకమైన సెట్లు కూడా వేసారు. మరికొన్ని రోజుల్లో మిగతా నటీనటులు కూడా స్పాట్ కి చేరుకోనున్నారు.మహేష్ ఇలా అడవుల బాట పట్టడం అన్నది చాలా సంవత్సరాలకు జరుగుతోంది. గతలో సైనికుడు సినిమాలో ఓ యాక్షన్ సన్నివేశం కోసం కొన్ని వారాల పాటు ఓ ఏజెన్సీ కొండ, గుట్టల లోయ ప్రాంతంలో షూటింగ్ చేసారు. మహేష్ అడవులకు వెళ్లడం అదే తొలిసారి. ఆ తర్వాత ఏ సినిమా షూటింగ్ కి అడవుల్లోకి వెళ్లలేదు. మళ్లీ రాజమౌళి కారణంగా అడవుల బాట పట్టాల్సి వచ్చింది.

ఈ సారి సినిమా మొదలు నుంచి ముగింపు వరకూ మహేష్ కి వనవాసం తప్పదు. ఎందుకంటే ఈ సినిమా కథ అలాంటింది. ఇదొక అడ్వెంచర్ థ్రిల్లర్ చిత్రం. ఆఫ్రికా అడవుల నేపథ్యంతో కూడిన కథ ఇది. దీనిలో భాగంగా ఆఫ్రికాలోనూ చాలా భాగం షూటింగ్ చేస్తారు. ఇప్పటికే కెన్యా లో కొన్ని లొకేషన్లు ఫైనల్ అయిన సంగతి తెలిసిందే. ఒడిశా షెడ్యూల్ పూర్తయిన తర్వాత ఆఫ్రికాకి వెళ్లే అవకాశం ఉంది. అలాగే రామోజీ ఫిలిం సిటీలో షూటింగ్ చేసినా? అందులోనూ అంతా అడవే. అక్కడ ఉన్నఅడవినే కాకుండా...అడవి నేపథ్యంలో భారీ సెట్లు కూడా సినిమా కోసం నిర్మిస్తున్నారు. ఆ రకంగా సినిమా పూర్తయ్యే వరకూ మహేష్ కి వనవాసం తప్పదు.

Prajajwala Telugu Daily : Printer, Publisher and Owned by APPIKONDA BHAVANI ,[LATE] A.BHASKAR RAO, Head Office: Vizag, T.S.Branch Office Address: plot no: 204, Road No:7 venus Rocks Heights, Devendra Nagar-Gajularamaram Quthbullapur, Hyderabad- 500055: prajajwalatelangana@gmail.com cell. no. 9700070315, RNI No. APTEL 2010/33400.